

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 07 జూలై 2025 పేజీలు : 04

# తొలగిపోనున్న ఉరవకొండ ప్రజల తాగునీటి కష్టాలు..!

-నేడు నూతన తాగునీటి పథకం ప్రారంభించనున్న మంత్రి పయ్యావుల కేశవ్
-కేవలం 6 నెలల వ్యవధిలోనే పూర్తి అయిన బృహత్తర తాగునీటి పథకం
-రూ.21.54 కోట్ల వ్యయంతో నూతన పైప్‌లైన్, 4 లక్షల లీటర్ల సంపు నిర్మాణం
-సమస్య పరిష్కారం అవుతుండటంపై ప్రజల్లో వ్యక్తమవుతున్న హర్షాతిరేకాలు



ఉరవకొండ ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం ఆవరణంలో నూతనంగా నిర్మించిన 4 లక్షల లీటర్ల సామర్థ్యంగల సంపు



ఉదిరిపికొండ నుండి ఉరవకొండకు 17.2 కిలో మీటర్ల మేర నూతనంగా ఏర్పాటు చేసిన పైప్‌లైన్‌తో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు

**ఉరవకొండ, జూలై 5 ప్రభాతవార్త**

రాష్ట్ర ఆర్ధ్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవ కారణంగా ఉరవకొండ పట్టణ ప్రజల తాగునీటి కష్టాలు తొలగిపోనున్నాయి. నేడు (సోమవారం) మంత్రి పీఏబీఆర్ జలాశయాన్ని సందర్శించి అక్కడ నీటి పంపింగ్ కోసం ఏర్పాటు చేసిన నూతన మోటార్లను, అనంతరం ఉరవకొండకు చేరుకొని నూతన తాగునీటి పథకాన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్ర ఆర్థిక మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత పయ్యావుల కేశవ్ ఉరవకొండ పట్టణంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంపై దృష్టి కేంద్రీకరించారు. ఈ క్రమంలోనే జల్ జీవన్ మిషన్ నిధులు 21,54,80,000 రూపాయలతో ఉరవకొండతోపాటు మరో 27 గ్రామాలకు తాగునీటి సరఫరా సదుపాయాన్ని 100శాతం ఎఫ్‌హెచ్‌టీసీలు, 55 ఎల్పీసీడీలతో ఏర్పాటు పనులను ఈ ఏడాది జనవరి 1వ తేదీన భూమిపూజచేసి ప్రారంభించారు. నాటి నుండి పనులు జరుగుతున్న తీరుపై ప్రత్యేక పర్యవేక్షణ, సమీక్షలతో అధికారులను పరుగులు పెట్టించి కేవలం 6 నెలల వ్యవధిలోనే పనులను పూర్తి చేయించారు. ఫలితంగా పీఏబీఆర్ ద్వారా ఉదిరిపికొండ నుండి ఉరవకొండకు 17.2 కిలోమీటర్ల ప్రత్యేక పైప్‌లైన్, ఉరవకొండ ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం ఆవరణంలో 4 లక్షల లీటర్ల సామర్థ్యంగల సంపు, పంప్‌హౌస్ నిర్మాణాలు పూర్తి అయ్యాయి. తద్వారా ఉదిరిపికొండ నుండి ఉరవకొండకు అదనంగా మరో 80 లక్షల లీటర్ల నీరు తీసుకొచ్చేందుకు మార్గం సుగుమం అయింది. తత్ఫలితంగా ఉరవకొండ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్రమం తప్పకుండా నీటిని సరఫరా చేయడానికి వీలు ఏర్పడింది. మొన్నటి వరకు వారం, పది, పక్షం రోజుల నుండి నెల రోజులకు ఒకసారి నీటి సరఫరాతో అష్టకష్టాలు పడుతూ వచ్చిన ఉరవకొండ ప్రజలకు నూతన పథకం అందుబాటులోకి రావడం ద్వారా ఇదివరకటి తరహాలో రోజు విడిచి రోజు లేదా రెండు మూడు రోజులకు ఒకసారి నీటి సరఫరా చేయవచ్చని అధికారుల ద్వారా తెలుస్తోంది. అంతే కాకుండా నింబగల్లు సీపీడబ్ల్యూఎస్ స్కీమ్‌లో 60 లక్షల రూపాయల వ్యయంతో స్లో స్యాండ్ ఫిల్టర్ బెడ్ల స్థానంలో నూతనంగా రెండు మైక్రో ఫిల్టర్ల యూనిట్లు ఏర్పాటు పూర్తి కావడంతో ప్రజలకు కలుషితంలేని స్వచ్ఛమైన తాగునీరు అందనుంది. దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలు దూరం కానుండటంతో ఉరవకొండ పట్టణ ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు నూతన, ఆధునికీకరించిన తాగునీటి పథకాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఎక్కడా తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజా ప్రతినిధులు తాగునీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని కోరుతున్నారు.

# సుపరిపాలన తొలి అడుగులో పాల్గొన్న ఎమ్మెల్యే

- అధికారుల తీరుపై మండిపడిన ఎమ్మెల్యే సురేంద్రబాబు



ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న దృశ్యం



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

**కుందుర్పి, జూలై 06, ప్రభాతవార్త**

ఏడాది కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ రాష్ట్రంలో లేని విధంగా అద్భుతమైన సంక్షేమ పథకాలను ప్రజలకు అంది స్తున్నారని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అన్నారు. ఆదివారం కుందుర్పి మండల పరిధిలోని మలయ నూరు, వడ్డీ పాళ్యం తదితర గ్రామాల్లో జరిగిన ఖిసుప రిపాల నలో తొలి అడుగు ఖికార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రతి ఇంటికి వెళ్తూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వివరిస్తూ ,సంక్షేమ పథకాలు అందుతున్నాయా అంటూ ప్రజలతో మాట్లాడారు. అంతక మును పు ఎమ్మెల్యేకు టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. జాబ్ కార్డు దరఖాస్తు విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న మండల పరిషత్ అధికారులపై ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతే కాకుండా అంగన్వాడీ భవనాల మరమ్మతులకు నిధులు లేవని చెప్పిన అధికారులపై మండిపడ్డారు. ప్రజలకు అందు బాటులో ఉండి సేవలంది ంచా లని సూచించారు. లేనిపక్షంలో అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# కలుషిత నీటి ఘటనపై ప్రజారోగ్య శాఖ విచారణ

- క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన ఎస్ఈ ఆర్.రామ్మోహన్‌రెడ్డి





నీటి నాణ్యతపై కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎస్ఈ రామ్మోహన్‌రెడ్డి, ఫిల్టర్ బెడ్లను పరిశీలిస్తున్న ఎస్ఈ రామ్మోహన్‌రెడ్డి

**గుంతకల్లు, జూలై 6 ప్రభాతవార్త**

పట్టణంలోని 11వవార్డు తిలక్‌నగర్‌లో మున్సిపాలిటీ నీరు తాగి 10 మంది అస్వస్థతకు గురైన ఘటన విదితమే. ఈ ఘటనపై ఆదివారం ప్రజారోగ్య శాఖ అనంతపురం సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్.రామ్మోహన్‌రెడ్డి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. ఉదయం కాలనీలో పర్యటించి కొళాయి నీటి నాణ్యతను పరిశీలించి శాంపుల్స్‌ను సేకరించారు. కాలనీవాసులతో నీటి సరఫరాపై ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముగ్గురు బాధితులను ఆయన పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ చాంబర్‌లో కమీషనర్ నయీమ్‌అహమ్మద్, ఎంఈ ఇంతియాజ్ అలీ, డిఈ షబానా, ఏఈ సుదర్శన్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. మురుగు కాలువల్లో తాగునీటి పైపులైన్లు వున్నాయని, పట్టణంలోని చాలా వార్డుల్లో తాగునీరు రంగు మారి వస్తుందని ప్రభాతవార్త ఆయన దృష్టికి తీసుకురాగా పరిశీలించి తగుచర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ శనివారం జరిగిన ఘటనపై విచారణ చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. కాలనీలోని కొంతమంది మున్సిపాలిటీ నీటిని తాగామని, మరి కొంతమంది ప్రైవేటు వాటర్ ప్లాంట్‌లోని నీళ్లు తాగామని చెప్పడం జరిగిందన్నారు. ఫుడ్ పాయిజన్, డి-ఆర్డినేషన్ వల్ల కూడా ఇలా జరిగి వుండొచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. కొంతమంది మాత్రమే అస్వస్థతకు గురయ్యారని, వారు కూడా అందరూ కోలుకున్నారని, అలాగే కొత్త కేసులేమి నమోదు కాలేదు కాబట్టి ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. నీటి శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించామని, మూడు రోజుల తరువాత వచ్చే నివేదికను బట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అనంతరం ఆయన పట్టణ శివారులోని సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు వద్దకు వెళ్లి నీటి నిల్వ శాతాన్ని, ఫిల్టర్ బెడ్లను పరిశీలించారు. ఆయన వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.ఆదినారాయణ, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కేతన్‌కుమార్‌రెడ్డిలు వున్నారు.

# మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 2.0ని రికార్డు సృష్టించేలా పకడ్బందీగా నిర్వహించాలి

-కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి -జూమ్ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, జూలై 6 ప్రభాతవార్త**

మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 2.0ని రికార్డు సృష్టించేలా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమంపై అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిఎఫ్ఓ విగ్నేష్ అప్పావు, డిఇఒ ప్రసాద్‌బాబు, డివిఈఓ వెంకటరమణనాయక్, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, డ్వామా పిడి సలీమ్‌బాష, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, సివిల్ సప్లై డిఎం రమేష్‌రెడ్డి, డిఎస్ఓ, ఎంఇఒలు, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్లు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఒలు, ఏపిఒలు, తదితరులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 2.0 ని ఆదర్శవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం వుందని, జిల్లాలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సన్నద్ధం కావాలన్నారు. పిల్లల చదువులో అందరు భాగస్వామ్యం వుండాలని, పిల్లలు, తల్లిదండ్రులు, టీచర్లు, పూర్వ విద్యార్థులు, ఎస్ఎంసీలు, దాతలు, ప్రజాప్రతినిధులు అంతా ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమం ఈ సారి ప్రభుత్వ ప్రైవేటు, ఆన్ ఎయిడెడ్ పాఠశాలల్లోనే కాదు అన్ని ఇంటర్మీడియట్ కళాశాల్లో కూడా నిర్వహించాలన్నారు. ఇందుకు సంబంధించి ఆయా పాఠశాలల హెడ్మాస్టర్లకు తెలియజేసి కార్యక్రమం సజావుగా జరిగేలా చూడాలన్నారు. ప్రతి పాఠశాలలోనూ డిజిటల్ అసిస్టెంట్, సచివాలయ సిబ్బందిని నియమించాలని వారు పూర్తి కార్యక్రమ నిర్వహణ వివరాలు అన్నీ యాప్‌లో అప్లోడ్ అయ్యాయా అని వెరిఫై చేసి సాక్షిగా వ్యవహరిస్తారని, ఎంపిడిఒలు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి పాఠశాలలో ఒక పోలీసు వుండాలని, సే నో టు డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కలిగించాలన్నారు.

**కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి :**

మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 2.0కి సంబంధించి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇందుకు ఇన్‌చార్జ్‌గా అసిస్టెంట్ కలెక్టర్ ఉంటారని, అడిషినల్ ఇంచార్జిగా సమగ్ర శిక్ష ఏపిసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంపై జిల్లా, మండల, పాఠశాల స్థాయిలో ఏర్పాట్లపై ముందస్తు సమావేశాలను నిర్వహించాలన్నారు. కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం గురించి ముందుగా తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్‌కు సంబంధించి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యంతో సమగ్ర శిక్ష ఏపిసి, డిఇఒ సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్క పిల్లలు కొత్త యూనిఫామ్, షూస్‌తో ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా కిట్స్ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.






# రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయండి

- మెగా పిటీఎం 2.0 పగడ్బందీగా నిర్వహించాలి - అధికారులకు దిశ నిర్దేశంజిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



మెగా పిటిఎం 2.0 ఏర్పాట్ల పై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ ,ఎస్పీ, జెసి

**కొత్తచెరువు జూలై 06 ప్రభాతవార్త. :**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 10వ తేదీన కొత్తచెరువు లో పర్యటించే అవకాశం ఉంది. అయితే ఇంకా అధికారికంగా మినిట్ టు మినిట్ అందాల్సి ఉంది.ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లను ప్రణాళికా బద్దంగా పూర్తి చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అధికారులను ఆదేశించారు.ఆదివారం కొత్తచెరువు లోని శ్రీ సత్య సాయి ప్రభుత్వ జూనియర్ కాలేజి ఆవరణలో ఎస్పీ వి.రత్న, జేసి అభిషేక్ కుమార్..లతో కలసి అధికారులతో జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి పర్యటనపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 10వ తేదీన కొత్తచెరువు జడ్పి బాలురు, బాలికల పాఠశాలలు, శ్రీ సత్య సాయి ప్రభుత్వ జూనియర్ కాలేజిల లో జరిగే మెగా పిటిఎం 2.వీ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంది. సదరు ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు వివిధ బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్దంగా పటిష్ట ఏర్పాట్లు చేయాలని విధులను కేటాయించిన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో ఎస్.ఓ.పి. ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు.. పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. ఆ మేరకు విధులను కేటాయించిన అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ప్రణాళిక బద్దంగా ఏర్పాట్లను పూర్తిచేసి విజయవంతం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం ఎస్పీ వి.రత్న, జేసి అభిషేక్ కుమార్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ..లతో కలసి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ జడ్పి బాలురు, బాలికల పాఠశాలలు, శ్రీ సత్య సాయి ప్రభుత్వ జూనియర్ కాలేజి..లలోని తరగతి గదులు, ప్రాంగణంలోని మైదానంను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు, సూచనలు జారీచేశారు.అంతకు ముందు వారు పుట్టపర్తి విమానాశ్రయంను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కె.ఆర్. ఆర్.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, పుట్టపర్తి, ధర్మవరం ఆర్డీవోలు సువర్ణ, మహేష్, డీఆర్డీఏ పిడి నరసయ్య, సిపివో విజయకుమార్, డీఈవో కిష్టప్ప, జిఎస్ డబ్ల్యూ ఎస్ సుధాకర్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి వంశీకృష్ణ రెడ్డి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజు, డిపివో సమత, జిల్లా రవాణాధికారి శ్రీనివాస్, ఎస్ ఎస్ ఏ పీవో దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పెద్దసరిగెత్తు వేడుకలు కాశీంస్వామిని దర్శించుకున్న భక్తులు



ఎస్సీ కాలనీలోని మహిళలు పానకం దుత్తలతో ఊరేగింపుగా వెలుతున్న దృశ్యం.



బత్తలపల్లిలో పెద్ద సరిగెత్తురు తరలివచ్చిన భక్తజనం.



పొట్లమర్రిలో గుండం వద్ద అలవ్ తొక్కుతున్న మహిళలు

**బత్తలపల్లి, జూలై 6 ప్రభాతవార్త**

హిందూ, ముస్లింలు కలిసి జరుపుకునే బొప్పేపల్లి కాశీంస్వామి మొహర్రం ఉత్సవాలలో కీలక ఘట్టం. కోలాహలంగా సాగింది. ఆదివారం పెద్ద సరిగెత్తు అంగరంగ వైభవంగా జరిగింది. అదేవిధంగా మొహరం ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని పలుగ్రామాలలో పీర్లమకాన్ వద్ద పెద్దసరిగెత్తు వేడుకలు వైభవోపేతంగా నిర్వహించారు పీర్లమకాన్ వద్ద హిందువులు, ముస్లింలు కలసికట్టుగా వేడుకలు జరుపుకున్నారు. ఉదయం నుండి ముజావర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వాములకు చక్కెర, పానకాలు చదివింపులు చేసుకున్నారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా స్వాములను అందమైన. పూలతో అలంకరించి గుండం చుట్టూ తిరిగారు. రాత్రంతా గుండంలోకి మొద్దులను వేసి రగిలించి గుండం చుట్టూ హాలో తొక్కుతూ కేరింతలు కొట్టారు మహిళలు, పిల్లలు అన్న లేదా లేకుండా ఈ కార్యక్రమంలో పాల్గొని స్వాములను దర్శించుకున్నారు. వివిధ వేషధారణలతో వున్న వ్యక్తులు తకుకు వరస అయిన వారి వద్దకు వెళ్లి గుండంలోని భూడిద పూసి ఆనందం వెళిబుచ్చారు. ఆయా గ్రామాల్లోని స్థానికులు వాహనాల్లో మొద్దులు తీసుకుని ఊరేగింపుగా మకాన్ వద్దకు చేరుకున్నారు. గుండంలోకి ముళ్లకంపలను వేసేందుకు ఉత్సాహం కనబరిచారు. బత్తలపల్లి ఎస్సీ కాలనీకి చెందిన మహిళలు పానకం దుత్తలతో ఊరేగింపుగా వెళ్లడం ఆకట్టుకుంది. అదే విధంగా మండలంలోని గంటాపురం, వేల్పుమడుగు, పోట్లమర్రి, రాఘవంపల్లి, ఈదుల ముష్టూరు గ్రామాలలో పెద్దసరిగెత్తు వేడుకలను భక్తులు ఆనందోత్సాహం నడుమ నిర్వహించారు. మొహరం సందర్భంగా గ్రామాలలో ఎటువంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ సోమశేఖర్ గ్రామ పెద్దలకు సూచించారు.నేడు భేరీ:మండల కేంద్రమైన బత్తలపల్లిలోని నాలుగు రోడ్ల కూడలిలో సోమవారం ఉదయం 9 గంటలకు వివిధ గ్రామాలకు చెందిన పీర్లు భేరి అవుతాయి. ఈ కార్యక్రమంతో ఉత్సవాలు ముగుస్తాయి. ఈ భేరీ ని తిలకించేందుకు వేల సంఖ్యలో ప్రజలు తరలివస్తారు. పోలీసులు పెద్ద సంఖ్యలో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ట్రాఫికు బైపాస్ మీదుగా మళ్లించేందుకు చర్యలు చేపడుతున్నారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకుని ఉదయం 10 గంటలలోపు బేరి కార్యక్రమం ముగించాలని ఆయా గ్రామాల పెద్దలకు పోలీసులు సూచించారు.

# కాణిపాకం, తిరుమల పుణ్యక్షేత్రాలను సందర్శించుకున్న పరిటాల కుటుంబం

- కాణిపాకం వినాయకుడికి ప్రత్యేక పూజలు - తొలి ఏకాదశి సందర్భంగా తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న పరిటాల కుటుంబం
- పరిటాల శ్రీరామ్ కుమారుడు, కుమార్తెకు కేశఖండన, మొక్కుల సమర్పణ





స్వామివార్లను దర్శించుకున్న అనంతరం పరిటాల కుటుంబ సభ్యులు

**అనంతపురం, జులై 6 ప్రభాతవార్త బ్యూరో**

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కుటుంబ సభ్యులు కాణిపాకం, తిరుమల క్షేత్రాలను సందర్శించుకున్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ధర్మ వరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, ఆమె చిన్న కుమారుడు పరిటాల సిద్ధార్థ ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ముందుగా కాణిపాకం క్షేత్రానికి వెళ్లారు. అక్కడ వినాయకున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తిరుమల క్షేత్రానికి వెళ్లారు. అక్కడ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. పరిటాల శ్రీరామ్ కుమా రుడు జూనియర్ పరిటాల రవీంద్ర, కుమార్తె అమైరా రవీంద్రకు కేశఖండన చేయించి.. మొక్కులు తీర్చుకున్నారు. తొలి ఏకాదశి లాంటి పర్వదినాన వినా యకుడు, శ్రీ వెంకటేశ్వర స్వామి వార్లను దర్శించుకోవడం చాలా సంతోష ంగా ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కాణిపాకం వినాయ కుడితోపాటు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆ వెంకటే శ్వర స్వామి ఆశీస్సులతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపించేలా ముఖ్యమంత్రి చంద్రబాబుకు బలాన్ని ఇవ్వాలని కోరుకున్నామన్నారు.

మద్యం జోరు..పట్టించుకునేవారు లేరు..!
సీమ వచన శతక తొలికవి డా.జూటూరు షరీఫ్
4 >>

అంజన్నను దర్శించుకున్న జిల్లా కలెక్టర్
టవర్ క్లాక్ ఫ్లైఓవర్‌కు ఏకలవ్య పేరు పెట్టాలి
గూగూడు కుల్లాయిస్వామి బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక బస్సులు
4 >>

## ఘనంగా పాండురంగస్వామి బ్రహ్మరథోత్సవం

- భారీగా తరలివచ్చిన భక్తులు



రథోత్సవంలో పాల్గొన్న నాయకులు

**హిందూపురం జులై 6 ప్రభాతవార్త**

తొలి ఏకాదశి సందర్భంగా పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లిలో శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం మధ్యాహ్నం రథోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయంలో స్వామివార్ల మూలవిరాట్లకు విశేష అలంకరణ చేశారు. ముఖ్యంగా ప్రత్యేక నైవేద్యాలు సమర్పించడం విశేషం. స్థానిక నంది సర్కిల్ నుంచి రథోత్సవం మధ్యాహ్నం ప్రారంభమై ముదిరెడ్డిపల్లి ప్రధాన రహదారి మీదుగా ముందుకు సాగింది. రథాన్ని లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. రథంపై కొలువుదీరిన అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు దర్శించుకునేందుకు మహిళలు చిన్నారులు తరలివచ్చారు. ఆలయ నిర్వాహకులు మద్దన జయప్ప, పల్లా లక్ష్మీకుమార్‌లతో పాటు మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, వివిధ పార్టీల నాయకులు పామిశెట్టి చంద్రశేఖర్, కొండూరు వేణుగోపాలరెడ్డి, కొటిపి హనుమంత రెడ్డి, దుర్గా నవీన్, పురిడి మంజునాథ్, డిసి రఘునాథ్, మంచాల మారుతి, ఆదెప్ప మొదలగువారు పాల్గొన్నారు.

## వైయస్ జయంతి వేడుకలకు తరలిరండి

- మాజీ సమన్వయకర్త కొండూరు వేణు



మాట్లాడుతున్న వైసీపీ నేత హనుమంతరెడ్డి

**హిందూపురం టౌన్ జులై 6 ప్రభాతవార్త**

వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలకు వైసీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆ పార్టీ నియోజకవర్గ మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కోల్డ్ స్టోరేజ్ ఆవరణలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రిలయన్స్ పెట్రోల్ బంక్ సమీపంలోని ఆస్పత్రి ఎదురుగా ఉన్న మైదానంలో పెద్ద ఎత్తున వేడుకలు చేయాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంత రెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న వైయస్సార్ అంటే గ్రామ గ్రామాన జయంతి వేడుకలు ఒక పండుగగా నిర్వహించుకుంటారని అందుకే పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పార్టీ నాయకులు, వైయస్ అభిమానులు, రైతులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. సమావేశంలో మండల మాజీ కార్యదర్శి బసిరెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షులు సిపిసి సాదిక్, నారాయణస్వామి మొదలగు వారు పాల్గొన్నారు.

## ఆర్,ఎస్,ఎస్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలు



సమావేశంలో మాట్లాడుతున్న శరత్

**తాడిమర్రి జూలై 6 (ప్రభాతవార్త)**

మండల కేంద్రంలో ఆదివారం రాష్ట్రీయ స్వయంసేవక్ (ఆర్ ఎస్ ఎస్) ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యవాక సభ్యులు శరత్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆర్ఎస్ఎస్ జెండా ఎగురవేసి గురువులకు వందనాలు తెలిపారు. ఈ సందర్భంగా హర్షిత్ మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ అభివృద్ధికి పాటుపడిన గురూజీ మాధవరావు, సదాశివరావు, గోల్వల్కర్ లను స్ఫూర్తిగా తీసుకొని సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యంగా దేశభక్తిని చాటుతూ హిందూ సమాజ అభివృద్ధి పురోగతి కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. దేశ సమగ్రత,క్రమశిక్షణ సమాజ సేవ కోసం యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ సభ్యులు మునుగుసాయి మనోజ్ , శ్రీకాంత్, బాబు తో పాటు పెద్ద సంఖ్యలో మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి సందర్బంగా ఆనంతరాజు ప్రత్యేక పూజలు

**మడకశిర జులై 06 ప్రభాతవార్త**



ప్రత్యేక పూజలు చేయిస్తున్న ఆనంతరాజు కుటుంబసభ్యులు

తొలి ఏకాదశిని పురస్కరించుకొని మడకశిర మండల పరిధిలోని భక్తరహళ్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి మరియు ఇలవేల్పు దేవుడు శ్రీ లక్ష్మీ దేవి దేవాలయాల్లో కుంచిటిగ సంఘం అధ్యక్షులు మరియు రోళ్ల జడ్పిటిసి బి.అనంతరాజు కుటుంబసభ్యులు ఆదివారం ప్రత్యేకంగా పూజలు జరిపించారు. వీరికి ఆలయ అర్చకులు ఘనంగా పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆనంతరాజును ఘనంగా సన్మానించారు.

## గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా పనిచేయండి

- ఎంపిడిఓ కేశవరెడ్డి



సమావేశంలో నిర్వహిస్తున్న దృశ్యం

**గుడిబండ జులై 06 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దారు రామ్ భూపాల్ రెడ్డి, డిప్యూటీ ఎంపిడిఓ నాగరాజు నాయక్,ఎపిఓ జగదీష్ లతో కలిసి ఎంపిడిఓ కేశవరెడ్డి ప్రపంచ గ్రామీణాభివృద్ధి దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు,ఉపాధి హామీ సిబ్బంది, ఐసిడిఎస్,ఆశా కార్యకర్తలు, ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో గ్రామీణాభివృద్ధి ఎంతో కీలకమైనదని కావున గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సూచించారు.అలాగే గ్రామీణాభివృద్ధికి గ్రామంలోని ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కమలమ్మ, పంచాయతీ కార్యదర్శులు ప్రకాష్,అమరేష్,అజయ్, టెక్నికల్ అసిస్టెంట్ తిరుమల గౌడ్, సర్వేయర్ జయచంద్ర, గ్రామ ప్రజలు ఈడిగ మంజునాథ్, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారం కోసమే వృద్ధురాలి హత్య



హత్య కేసులో ముద్దాయిలను చూపుతున్న పోలీసులు

**మడకశిర టౌన్ జూలై 6 ప్రభాతవార్త ,**

బంగారం కోసమే వృద్ధురాలిని హత్యచేసినట్లు డీఎస్పీ నరసింగప్ప . అర్బన్ సీఐ నగేష్.రూరల్ సీఐ రాజకుమార్ లు తెలిపారు. మడకశిర మండలం మణూరు గ్రామంలో జరిగిన వృద్ధురాలు ముత్తమ్మ హత్య ఘటనపై డీఎస్పీ నరసింగప్ప మాట్లాడుతూ బీహార్ కి చెందిన ఊర్మిళ దేవి అనే మహిళా అదే గ్రామానికి చెందిన చౌడప్ప అనే వ్యక్తితో అక్రమ సంబంధం కొనసాగిస్తూ వస్తున్నారని అదే క్రమంలో వారిద్దరి జల్సాల కోసం డబ్బు అవసరం ఉన్నందువల్ల వారిద్దరూ కలిసి వృద్ధురాలు ముత్తక్క ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో వారిద్దరు ఇంటిలోకి ప్రవేశించి ముత్తాక్క పై ఇనుపరాడుతో గొంతు పై పెట్టి నొక్కి చంపారన్నారు. ఆమె అక్కడికక్కడే మృతి చెందడంతో ముత్తక్కమెడలో ఉన్న బంగారు వెండి, పట్టీలు, బీరువాలో భద్రపరిచిన నగదును అపహరించి హత్యకు ఉపయోగించిన రాడును గ్రామ సమీపంలో ఉన్న బోరు వద్ద దాచిపెట్టి.ఎవరికి అనుమానం రాకుండా వెళ్ళిపోయారని పోలీసులు కేసు విచారణలో అనుమానాలు వచ్చి విచారించగా వారు చేసిన నేరమును అంగీకరించడంతో వారిద్దరిని అరెస్టు చేసి వారు హత్యకు ఉపయోగించిన ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పెనుగొండ డి.ఎస్.పి నర్సింగప్ప తెలిపారు..వారి వద్ద నుండి బంగారు చైను, వెండి పట్టీలు, 10 వేల రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నారు.

## లేపాక్షి ఆలయం చారిత్రక, శిల్పకళా నిలయం

- మాజీ రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు



లేపాక్షి ఆలయాన్ని సందర్శిస్తున్న జివిఎల్ నరసింహారావు

**లేపాక్షి, జూలై 6 ప్రభాతవార్త**

లేపాక్షి ఆలయం చారిత్రక, శిల్పకళా సంపదకు నిలయమని, ఇటువంటి పుణ్యక్షేత్రాలను సందర్శించడం ద్వారా మన సంస్కృతి, వారసత్వం పట్ల అవగాహన పెరుగుతుందని మాజీ రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శ్రీదుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షుడు ఎం.నరసింహమూర్తి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస్‌కుమార్‌లు ఆలయ అతిథిమర్యాదలతో ఆలయంలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చవితి వినాయకుడు, ఏడు శిరస్సుల నాగేంద్రుడు, అర్ధాంతరంగా ఆగిపోయిన కళ్యాణమండపం, సీతమ్మ పాదం, లేపాక్షి ఆలయ చరిత్రను తెలుసుకున్నారు. అనంతరం శ్రీదుర్గా, వీరభద్రస్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలకడం గౌరవంగా భావిస్తున్నామని బిజెపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్యుని జయంతి ప్రభుత్వమే నిర్వహించాలి

- ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ కమిటీ జిల్లా మెంబర్ దేవరకొండ ఉమాశంకర్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు



జయంతి కార్యక్రమంలో సంఘం నేతలు

**గోరంట్ల, జూలై 6 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఎరుకల ప్రజా సంక్షేమ సంఘం, గోరంట్ల మండల సంఘం ఆధ్వర్యంలో ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమాశంకర్ నేతృత్వంలో ఆదివారం గోరంట్ల పట్టణంలో ఏకలవ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దేవరకొండ ఉమాశంకర్ మాట్లాడుతూ ఎరుకల ప్రజల చరిత్రకు మూలపురుషుడు, మహాభారతంలో అస్త్రశస్త్రాలతో విలువిద్యతో పాటు అనేక వనమూలికలతో వైద్యం చేస్తూ వన్యప్రాణులను రక్షించే మహావీరుడు ఏకలవ్యుడన్నారు. ఏకలవ్య జయంతిని ప్రభుత్వమే అధికారికంగా జరపాలని అదే రోజున సెలవుదినంగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును కోరుతున్నామన్నారు. అదేవిధంగా ఏకలవ్య విగ్రహాలు మండల స్థాయిలోనూ జిల్లా స్థాయిలోనూ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని కోరారు. గోరంట్ల పట్టణంలో కేక్ కట్ చేసి ఏకలవ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ, ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమాశంకర్, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు సాకే వెంకటరాముడు, మాజీ ఎంపిటిసి దేవరకొండ మునిస్వామి, గోరంట్ల పట్టణాధ్యక్షులు సాకే నరసింహప్ప. శ్రీనివాసులు, నారాయణస్వామి, గంగాధర్, కిష్ట, టీచర్ నాగరాజు, రమణప్ప, ఆంధ్రప్రదేశ్ ఎరుకుల ప్రజా సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పేదలకు కంటి చూపు ప్రసాదించడం ఓ వరం



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న కంటి వైద్యులు

**ధర్మవరం, జూలై 6,ప్రభాతవార్త**

పేదలకు కంటి చూపు ప్రసాదించడం ఓ వరం లాంటిదని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శీలానాగేంద్ర, జయరాంలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల ఆవరణంలో యువర్స్ ఫౌండేషన్, బెంగుళూర్కు చెందిన నేత్రజ్యోతి కంటి ఆస్పత్రి, జిల్లా అంధత్వనివారణ సంస్థలు సంయుక్తంగా ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహిం చారు. ఈ శిబిరంలో 78 మందికి కంటి పరీక్షలునిర్వహించి అందులో 48 మందిని శస్త్రచికిత్సలకు ఎంపికచేసినట్టు ఫౌండేషన్ అధ్యక్షుడు నాగేంద్ర తెలిపారు. ఈ వైద్యశిబిరం నిర్వహణకు సహకరించిన దాతలు పూజారి వెంకటరామ డు,లక్ష్మీదేవిల జ్ఞాపకార్థ కుటుంబసభ్యులు జగదీశ్ను సన్మానించారు. ఈ కార్యక్రమ ంలో యువర్స్ ఫౌండేషన్ కోశాధికారి వంకదారి మోహన్, క్యాంప్ చైర్మన్ చాం ద్ బాషా, పీఆర్ఓ రాధాకృష్ణ, సభ్యులు కేతాలోకేశ్, మల్లికార్జున, రమేశ్బాబు, వైకే శ్రీనివాసులు, పోలా ప్రభాకర్, షేక్సి కిందర్ పాల్గొన్నారు.

## కన్నుల పండువగా గ్రామోత్సవం



లింగారెడ్డిపల్లిలో భేటీ తీసుకుంటున్న వెంకటగారి పల్లి పీర్లు



వెంకటవారిపల్లిలో అగ్నిగుండం వద్ద అలావ్ తొక్కుతున్న గ్రామస్తులు

**బత్తలపల్లి, జూలై 6 ప్రభాతవార్త**

బత్తలపల్లి మండలం మాల్యవంతం, సంజీవపురం, ఈదులముష్టూరు పంచాయతీలలో కాశీంస్వామి ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఆయా గ్రామాల పర్యటనకు వెళ్లిన కాశీంస్వామి పీర్లకు ఆయా గ్రామాల్లోని పీర్లు, గ్రామ పెద్దలు ఘనస్వాగతం పలికారు. మండలంలోని మాల్యవంతం పీర్లు ఎం.చెర్లోపల్లి.. చీమలనాగేపల్లి గ్రామాలలో గ్రామోత్సవం నిర్వహించారు. అదేవిధంగా సంజీవపురం పీర్లు ఈదుల ముష్టూరుకు వెళ్లి అక్కడ పీర్లుతో భేటీ తీసుకున్నారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. లింగారెడ్డిపల్లి గ్రామం వద్ద వెంకటగారిపల్లి పీర్లును లింగారెడ్డిపల్లి, అనంతసాగరం గ్రామాల పీర్లు బేటి తీసుకున్నాయి. అక్కడ నుంచి పీర్లన్నీ లింగారెడ్డిపల్లిలో గ్రామోత్సవం అనంతరం ఇక్కడ నుంచి అనంతసాగరం చేరుకున్నాయి. అక్కడ గ్రామోత్సవం అనంతరం లింగారెడ్డిపల్లి పీర్లు లింగారెడ్డిపల్లికి, వెంకటగారిపల్లి పీర్లు వెంకటగారిపల్లికి చేదుకున్నాయి పీర్లు వెంట భక్తులు తరలివెళ్లారు. జలిది రోజు మంగళవారం వెంకటగారిపల్లి సత్రం వద్ద జరిగే బేటిలకు రమ్మని ఆయా గ్రామాలకు చెందిన కాశీంస్వాములను మాల్యవంతం, వెంకటగారిపల్లి పీర్లు ఆహ్వానిస్తాయని ముజావరులు తెలిపారు. దర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్, ఎస్ సోమశేఖర్, ఎఎస్ఐ సోమశేఖర్‌ల ఆధ్వర్యంలో గ్రామాల్లో బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

**నేడు పెద్ద సరిగెత్తు:** రేపు రాత్రి మొహర్రం ఉత్సవాలలో భాగంగా మాల్యవంతం సంజీవపురం, ఈదుల ముస్టరు గ్రామాలలో సోమవారం పెద్దసరిగెత్తు వేడుకలు నిర్వహించనున్నట్లు ఆయా గ్రామాల పెద్దలు తెలిపారు. ఈ వేడుకలను తిలకించేందుకు వివిధ గ్రామల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నట్లు తెలిపారు. మంగళవారం వెంకటగారి పల్లి సత్రం వద్దకు వచ్చి భేటీ తీసుకోనున్నట్లు తెలిపారు. సాయంత్రం జలది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఉప్పరపల్లిలో అంతర్జాతీయ గ్రామీణ అభివృద్ధి దినోత్సవం వేడుకలు





సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో శివశంకర్.

**అనంతపురం రూరల్, జులై 06 ప్రభాతవార్త**

అంతర్జాతీయ గ్రామీణాభివృద్ధి దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం అనంత రూరల్ మండలంఉప్పరపల్లిగ్రామపంచాయతీలో సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు.ఈ సభకు ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ సి ఈ ఓ శివశంకర్, ఎంపీడీవో శ్రీ దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, పంచాయతీ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, ఉపాధి హామీ సాంకేతిక సహాయకులు బాలన్న, సచివాలయ సిబ్బంది గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది ఉప్పరపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సి ఈ ఓ శివశంకర్ మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధిలో పొదుపు సంఘాలు మరియు ఉపాధి హామీ పథకం గ్రామీణ అభివృద్ధికి ఏ విధంగా తోడ్పడుతుందో గ్రామ సభలో తెలియజేశారు. వివిధ పథకాల ద్వారా జరుగుతున్న కార్యక్రమాలను సంబంధిత శాఖ సిబ్బంది వివరించారు, ప్రజలు వారి యొక్క సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంతో అధికారులు వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని ప్రజలకు తెలియజేశారు.

## తొలి ఏకాదశి వేడుకలు

**బత్తలపల్లి, జూలై 6 ప్రభాతవార్త**



వ్యవసాయ పరికరాలకు పూజలు చేస్తున్న రైతు సానే భాస్కరెడ్డి

తొలి ఏకాదశిని పురస్కరించుకుని బత్తలపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఆలయాల్లోనూ, ఇళ్లల్లోనూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఆదివారం మండల కేంద్రంలోని లక్ష్మీవెంకటేశ్వర ఆలయంలోనూ, పలు గ్రామాల్లోనూ, రైతుల ఇళ్లల్లోనూ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. రైతులు పొలాల్లో వినియోగించే పరికరాలకు, గడ్డికి పూజలు నిర్వహించారు. అదేవిధంగా పొలాల్లోనూ పూజలు నిర్వహించారు. పిండి పదార్థాలను నైవేద్యంగా ఉంచి నారికేళాలను సమర్పించారు. లక్ష్మీవెంకటేశ్వర ఆలయంలో పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కొలువు దీరిన ఆలయాల్లో పూజలు నిర్వహించారు.

## బాబుజగ్జీవన్‌రావుకు నివాళి అర్పించిన కాంగ్రెస్ నాయకులు





జగ్జీవర్రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**ధర్మవరం, జూలై 6, ప్రభాతవార్త**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత మాజీఉపప్రధాని డాక్టర్ బాబుజగ్జీవన్రావు వర్ధంతి వేడుకలను ఆదివారంకాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగాజరుపుకున్నారు.

ఈ సందర్భంగా స్థానిక ఐసీఐసీఐ బ్యాం క్ ఎదుట ఉన్న జగ్జీవన్రావు విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు తుంపర్తి పరమేశ్ దళిత సంఘాల నాయకులు కేశగాళ్ల వెంకటేశ్, సిరిడిభూదెప్ప, నల్లప్ప, అజయ్, రాజు, నరసింహ, కాంగ్రెస్ నాయకులు తాహీర్, సాయి, సురేశ్లు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... జగ్జీవన్రావు బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ఎంతో కృషిచేశారని కొనియాడారు. ఆయనదేశానికి చేసిన సేవల గురించి కొనియాడారు

## నీట్ 231వ ర్యాంకర్ అభినవకు సత్కారం

- మేడాపురంలో జిల్లా గాండ్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అభినందన సభ



ర్యాంకు సాధించిన విద్యార్థిని సన్మానిస్తున్న దృశ్యం

**చెన్నైకొత్తపల్లి, జులై 6 ప్రభాతవార్త**

2025- 26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇటీవల విడుదలైన నీట్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో జాతీయస్థాయిలో 231వ ర్యాంక్‌ను సాధించినందుకు చెన్నేకొత్తపల్లి మండలంలోని మేడాపురం గ్రామానికి చెందిన గాండ్ల జోగన్న పి.అభినవ(జేపీ.అభినవ)ను ఘనంగా సత్కరించారు. మేడాపురం గ్రామంలో ఆదివారం జోగన్న గారి లక్ష్మయ్య సమక్షంలో శ్రీ సత్య సాయి జిల్లాకు చెందిన జిల్లా అఖిల గాండ్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం అధ్యక్షుడు గంగప్ప అధ్యక్షతన జోగన్న ప్రభాకర్-సుజాత దంపతుల చిన్న కుమారుడైన జేపీ.అభినవను ప్రశంసిస్తూ అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఎక్సైజ్ సీఐ చంద్రమణి, విద్యా కమిటీ నాయకులు టీచర్ కృష్ణమూర్తి, గాండ్ల సంక్షేమ సంఘం అనంతపురం జిల్లా శాఖ కార్యనిర్వాహక అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్, ఆ సంఘం మాజీ అధ్యక్షులు రామయ్య చింతకుంట, మహిళా విభాగం నాయకురాలు లలితమ్మ, జిల్లా కోశాధికారి లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు లెక్చరర్ రవికుమార్, ముకుందాపురం గంగాధర్, అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ సంక్షేమ సంఘం రాష్ట్ర మీడియా సెక్రెటరీ కేపీ.కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు టీచర్ చిగిచెర్ల నాగరాజు, కదిరి నాయకులు టీచర్ హరి, టీచర్ గురుమూర్తి, తదితరులు ప్రసంగించారు. సమాజంలో విద్య అత్యంత ప్రాధాన్యమైనదని, మనిషి ఔన్నత్యాన్ని, విలువను పెంచేది, సమాజానికి సేవ చేసే అవకాశం కల్పించేది విద్య మాత్రమేనని వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జేపీ అభినవను మొమెంటోలు, శాలువాలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా శాఖ గాండ్ల సంక్షేమ సంఘం నాయకులు రామాంజనేయులు, పసల శ్రీనివాసులు, బంధుమిత్రులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

## పాకా సత్యనారాయణను మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి మోర్చా యువ నాయకుడు రామకృష్ణారెడ్డి

**చెన్నేకొత్తపల్లి, జులై 06 ప్రభాతవార్త**



పాక సత్యనారాయణను సన్మానిస్తున్న రామకృష్ణారెడ్డి

ఆంధ్రప్రదేశ్ బీజేపీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణని భీమవరంలోని తన స్వగృహంలో ధర్మవరం నియోజకవర్గ బిజెపి యువ మోర్చా నాయకులు రామకృష్ణారెడ్డి ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలియజేశారు, ఈ సందర్భంగా ఎన్‌డిఏ కూటమి తరపున రాజ్యసభ సభ్యుడిగా నామినేట్ అయిన సందర్భంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేసినట్టు తెలిపారు.అలాగే దేశ, రాష్ట్ర రాజకీయాలపై పాకా సత్యనారాయణతో సుదీర్ఘంగా చర్చ జరిగిందని, బీజేపీ యువ మోర్చా అఖిల భారత విద్యార్థి పరిషత్ కార్యకలాపాలపై పాకా సత్యనారాయణతో ఆసక్తికర చర్చ జరిపినట్లు రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. బీజేపీ ఆవిర్భావం నాటి నుండి పార్టీకి నిబద్ధతతో సేవచేస్తూ, ఢిల్లీ స్థాయిలోనూ ప్రభావవంతమైన నాయకులలో ఒకరైన పాకా సత్యనారాయణ, తనకు సమయం కేటాయించడంపై కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు యువ నాయకుడు రామకృష్ణారెడ్డి తెలిపారు.

## ఏకలవ్యజయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

- ఎరుకల ప్రజా పోరాట సమితి డిమాండ్



కేతిరెడ్డికాలనీలో ఏకలవ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం.

**ధర్మవరం, జూలై 6(ప్రభాతవార్త)**

ఏకలవ్య జయంతిని ప్రభుత్వ అధికారికంగా చేపట్టాలని ఎరుకుల ప్రజా పోరాట సమితి రాష్ట్ర ప్రదానకార్యదర్శి గుజ్జల సురేశ్ అన్నారు. ఆదివారం ఏకలవ్య జయంతిని కేతిరెడ్డికాలనీలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా సురేశ్ మాట్లాడుతూ..ఆషాడ మాసంలో తొలిఏకాదశి రోజు ఎరుకలజాతి ఆరాధ్యదైవం, మూలపురుషుడు ఏకలవ్య జయం తిని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన ఎరుకులల అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు. ఎరుకలను కేవలం ఓటుబ్యాంకుగా చూస్తున్నారే తప్పా అభివృద్ధికి కృషిచేయలేదన్నారు అధికారంలోకి వచ్చాక ఏకలవ్య జయంతిని ప్రభుత్వఅధికారికంగా నిర్వహిస్తామని ఇచ్చిన హామీని నెలబెట్టుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ జేఏసీ హిందూపురం పార్లమెంట్ అధ్యక్షుడు సాకే అశోక్, ఎరుకల పోరాట సమితి జిల్లా నాయకులు గుజ్జల రాఘవ, గుజ్జల బాలు, మధు, రమేశ్, గోపాల, కుమార్, వేణు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ పనులను త్వరలో పూర్తి చేస్తాం



భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న టీడీపీ నేత దేవినేని అవినాష్

**కళ్యాణదుర్గం టౌన్, జూలై 06, ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను త్వరలో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆయన మేనల్లుడు టిడిపీ నేత దేవినేని అవినాష్ అక్కడ జరుగుతున్న పనులను ఆదివారం పరిశీలించారు. భూగర్భ డ్రైనేజీకి సంబంధించి రెండో దశ పనులు ప్రారంభమైనట్లు తెలిపారు . డ్రైనేజీ పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీని పనులు చేపట్టాలని పనులు చేపడుతున్న వారికి సూచించారు. భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తి అవ్వడం వల్ల పట్టణం పరిశుభ్రంగా ఉండడంతో పాటు, మురిగినీరు రోడ్లపైకి రాకుండా ఉంటుందని తెలిపారు. అవినాష్ వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ రహీం ( బుజ్జి ), మాజీ పట్టణ కన్వీనర్ డిష్ మురళి, భీమ లింగ ,రాజేష్ , రాజేష్ బాబు వంశీ తదితరులు పాల్గొన్నారు

## చెన్నకేశవ స్వామి ఆలయంలో ఏకాదశి పూజలు

**కంబదూరు, జూలై 06, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కోటవీధిలో కొలువైన పురాతన చెన్నకేశవ స్వామి ఆలయంలో తొలి ఏకాదశి పూజలను ఆలయ అర్చకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలి ఏకాదశి కావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తొలి ఏకాదశి రోజు ఈ ఆలయంలో పూజలు చేస్తే మంచి జరుగుతుందని ఇక్కడ భక్తులు నమ్ముతుంటారు.

## జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీకి సన్మానం

బుక్కరాయసముద్రం జూలై 6 ప్రభాతవార్త
బుక్కరాయసముద్రం జిల్లా వైఎస్సార్ పార్టీ యస్‌సి సెల్ జనరల్ సెక్రటరీ గా కాటి కాటమయ్యను ఆదివారం బుక్కరాయసముద్రం మండల ఎమ్మార్పీఎస్ నాయకులు శాలువాలు,బొకేలు,పూలహారాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారికాటి కాటమయ్య మాట్లాడుతూ ఇంత పెద్ద బాధ్యత అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి, వైయస్సార్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి,అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి,శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త మాజీ మంత్రి డాక్టర్ శైలజానాథ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ వైకాపా కోసం పనిచేస్తానని రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చిన వైకాపా గెలుపు కోసం పనిచేస్తామన్నారు. 2029లో జరుగు ఎన్నికల్లో వైకాపాని గెలిపించుకొని జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి గా.శైలజానాథ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ నాయకులు చెదుళ్ళ నాగలింగ, మండల అధ్యక్షులురెడ్డి పల్లి నాగరాజు ,సీనియర్ నాయకులు రేకులకుంట వెంకటేష్, వెంకటరాముడు,సాకే సత్యనారాయణ, బందారు శ్యాం కుమార్, జాలిపల్లి హరి,నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.


ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రటరీ కాటమయ్యను సన్మానిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

## మదన్‌మోహన్‌రెడ్డి అకాల మరణం బాధాకరం
### - పార్టీ పరంగా వారి కుటుంబానికి అండగా నిలుస్తాం - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

అనంతపురం సిటీ, జులై 6 ప్రభాతవార్త
వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తపోవనం మధన్‌మోహన్‌రెడ్డి అకాల మరణం బాధాకరమని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని తపోవనంకు చెందిన బి.మధన్‌మోహన్‌రెడ్డి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తపోవనంకు వెళ్లి మదన్‌మోహన్‌రెడ్డి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మధన్‌మోహన్‌రెడ్డి కుటుంబీ కుల ను పరామర్శించి ఓదార్చారు. పార్టీ పరంగా వ్యక్తిగతంగా కుటుంబానికి అం డగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ పటిష్టత కోసం మధన్‌మోహన్‌రెడ్డి చేసిన సేవలు మరువ లేనివన్నారు.
ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. పలువురు నేతలు సైతం మధన్ మోహన్‌రెడ్డి మృతదే హానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.


మదన్‌మోహన్‌రెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

## అధిక వడ్డీల నుండి ప్రజలను కాపాడండి
### - అధిక వడ్డీల వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షుడిగా సాకే హరి

అనంతపురం న్యూటౌన్, జూలై 6 ప్రభాతవార్త
పేద ప్రజలను జలగల్లా పట్టిపీడిస్తున్న అధిక వడ్డీ వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధిక వడ్డీల వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. ఆదివారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో వివిధ ప్రజా, కుల సంఘాల నాయకుల సమావేశంలో అధిక వడ్డీల వ్యతిరేక పోరాట కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన సాకే హరి మాట్లాడుతూ.. కూలీల నుంచి మొదలుకొని వ్యాపార, ఉద్యోగస్తుల అధిక వడ్డీ బారిన పడి నలిగిపోతున్నారని వాపోయారు. దిన, వారం, నెల అధిక వడ్డీలు అన్యాయంగా దౌర్జన్యంతో వసూలు చేయడమే కాక భౌతిక దాడులకు తెగబడుతున్న వారిని శిక్షించాలన్నారు. అధిక వడ్డీ వ్యాపారస్తుల కు భయపడి ఆత్మహత్యలు చేసుకోవడమే కాక కుటుంబాలను వదిలి భయంతో ఊరు వదిలిపెట్టి వెళ్లిపోతున్నారంటే వీరి ఆరాచకాలు ఎలా ఉంటాయో అర్థం చేసుకోవచ్చన్నారు. కాల్ మనీ ఆగడాలను అరికట్టడానికి ఆదే స్థాయిలో పోలీసులు రాజకీయ నాయకులు చొరవచూపాలన్నారు. ఏది ఏమైనప్పటికీ బాధితుల పక్షాన సమగ్రమైనటువంటి వివరాలను తెలుసుకొని న్యాయపరంగా అండగా ఉండడానికి అధిక వడ్డీల వ్యతిరేక పోరాట కమిటీ పని చేస్తుందన్నారు.
**నూతన కమిటీ ఎన్నిక వివరాలు :** అధ్యక్షుడు సాకే హరి, ఉపాధ్యక్షులు డాక్టర్ దాసగానిపల్లి మల్లయ్య, సాకే ఆదినారాయణ, ప్రధాన కార్య దర్శి సింగం సదాశివారెడ్డి, కార్య దర్శి జేఎం బాషా,సహాయ కార్యదర్శి సుగమంచి శ్రీనివాసులు, కోశాధికారి మద్దిరెడ్డి, మనోహర్ రెడ్డి, సభ్యులు రఫిక్ హమ్మద్, బి.రామరాజు, మహమ్మద్ రఫీక్, రాకెట్ల సూర్యనారాయణ, యేసు పాదంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.


అధిక వడ్డీ వ్యతిరేక పోరాట నూతన కమిటీ సభ్యులు

## నకిలీ విద్యార్థి సంఘాలపై చర్యలు తీసుకోవాలి
### - జిల్లా కలెక్టర్‌ను కోరిన అపుస్మా నాయకులు

అనంతపురం న్యూటౌన్, జూలై 6 ప్రభాతవార్త
నగరంలోని కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో ఆదివారం మెగా పీటీఎంపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ విద్యాశాఖ అధికారులు, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నాయకులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. అనంతరం అపుస్మా రాష్ట్ర కో ఆర్డినేటర్ కుసుమ పుల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవిశంకర్ ప్రసాద్ జిల్లా కలెక్టర్‌ను కలిసి నకిలీ విద్యార్థి సంఘాల నాయకులు ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలియజేశారు. చాలామంది ప్రభుత్వ ఉద్యోగాలు రాక అప్పులు చేసి, భూములు అమ్మి ప్రైవేటు పాఠశాలలను నిర్వహిస్తున్నారన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో కొందరికి ఉపాధి కూడా కల్పిస్తున్నామన్నారు. అన్ని ప్రభుత్వ అనుమతులతోనే ప్రైవేటు పాఠశాలలను నిర్వహిస్తున్నామన్నారు. అంతేకాకుండా తక్కువ ఫీజులతోనే పాఠశాలలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో కొందరు విద్యార్థులు తల్లిదం డ్రులు ఫీజులు సరిగ్గా కట్టకపో యినా కూడా వారిని ఎలాంటి ఇబ్బంది పెట్టకుండా నిర్వహిస్తున్నామన్నారు. కానీ కొందరు ఏలాంటి ప్రభుత్వ నిబంధనలు, గుర్తింపు లేకుండా విద్యార్థి సంఘాలను ఏర్పాటు చేసుకొని ప్రైవేట్ పాఠశాలలకు వచ్చి అక్కడ ఇబ్బందితో దురుసుగా ప్రవర్తిస్తున్నారన్నారు. అంతేకాకుండా డబ్బులు డిమాండ్ చేస్తు న్నారని, అడిగినంత డబ్బులు ఇవ్వకపోతే అధికారులకు ఫిర్యాదు చేస్తామని కూడా బెదిరిస్తు న్నారన్నారు. కావున ఇలాంటి నకిలీ విద్యార్థి సంఘాల పైన చర్యలు తీసుకో వాలని కోరారు. ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందిస్తూ. అలాంటి విద్యార్థి సంఘాల నాయకులు ఎవరైనా ప్రైవేటు పాఠశాలలకు వచ్చి ఇబ్బందులు పెడితే తమ దృష్టికి తీసుకువస్తే వారిపై కఠిన చర్యలు చేసుకుంటామని హామీ ఇచ్చారు.


కలెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న అపుస్మా నాయకులు

## వైసీపీ ఆవిర్భావం నుండి నేను పార్టీకి విధేయుడినే
### - పార్టీ బలోపేతం జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయటమే మా లక్ష్యం
### - వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా చుక్కలూరు దిలీఫ్‌రెడ్డి

పామిడి, జులై 06 ప్రభాతవార్త
వైసీపీ ఆవిర్భావం నుండి నేను పార్టీకి విధేయుడినే అని ఆపార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా చుక్కలూరు దిలీఫ్‌రెడ్డి పేర్కొన్నారు. గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం ఎద్దులపల్లి గ్రామానికి చెందిన చుక్కలూరు దిలీఫ్‌రెడ్డి వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం అధినేత జగన్మోహన్‌రెడ్డి అందించిన నియామక ఉత్తర్వులను పత్రికలకు విడుదల చేశారు. పార్టీని నమ్ముకున్న వారికి తగిన గుర్తింపు లభిస్తుందని అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడి నన్ను రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా నియమించటమే అందుకు నిదర్శనం అన్నారు. పార్టీ నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎన్డీఏ ప్రభుత్వ నిర్లక్ష్య విధానాలను ఎండగడుతామని తెలిపారు. పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా ఎన్నిక చేసిన అధినేత జగన్మోహన్‌రెడ్డికి అందుకు సహకరించిన జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, గుంతకల్లు సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన చుక్కలూరు దిలీప్‌రెడ్డి రాబోవు ఎన్నికల్లో వైసీపీని గెలిపించి గుంతకల్లుపై పార్టీ జెండాను ఎగురవేసి జగన్మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్య మంత్రిగా చేస్తామని వెల్లడించారు.


చుక్కలూరు దిలీఫ్‌రెడ్డి

## ఎపిసిపిఎస్ఇఎ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్న ఆపస్ చేరిక



సంఘంలో చేరుతున్న వారిని ఆహ్వానిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జులై 6 ప్రభాతవార్త
ఎపిసిపిఎస్ఇఎ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి వై.రామన్న, విడపనకల్లు మండలం నందు కొత్తపేట ప్రాథమిక పాఠశాల యందు సెకండ్ గ్రేడ్ టీచర్‌గా పనిచేస్తూ సిపిఎస్ సంఘంలో అనేక ఉద్యమాలలో చురుకుగా పాల్గొని పనిచేయడం జరిగింది. ఆదివారం ఆపస్ రాష్ట్ర అధ్యక్షుడు బాలాజీ సమక్షంలో ఆపస్ సంఘం ప్రాథమిక సభ్యత్వం తీసుకొని సంఘము బలోపేతానికి కృషి చేస్తానని రామన్న తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు మాటాడుతూ.. రామన్న రాక చాలా సంతోషం వారిని ఈరోజు నుండి ఆపస్ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులుగా ప్రకటించడం జరిగిందన్నారు. రామన్న యొక్క సేవలు ప్రస్తుతం సంఘానికి చాలా అవసరమని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా శాఖ పేర్కొందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ సలహాదారుల వెంకటేశ్వర ప్రసాద్, రాష్ట్ర కార్య దర్శి రాజేంద్రప్రసాద్, అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు అమరా చంద్రబాబు ప్రధాన కార్యదర్శి సురేష్, సీనియర్ నాయకులు భాస్కరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనుమాన స్థితిలో వ్యక్తి మృతి

అనంతపురం కలెక్టరేట్ జూలై 6 ప్రభాతవార్త
అనంతపురం మారుతి నగర్ లో నివాసం ఉంటున్న రేఖాంత్ర చంద్రశేఖర్ ( 45) శనివారం రాత్రి అనుమా న స్థితిలో మృతి చెందినట్లు టూ టౌన్ సిఐ శ్రీకాంత్ యాదవ్ చెప్పా రు. అనంతపురం టౌన్ మారుతి నగర్ మంగళ వారి కాలనీలో నివా సం వుండేవాడు, మృతునికి భార్య శాంత బాయి, కొడుకు జగదీశ్ (19 ) కూతురు మానస సంతానం, మృ తుని నుంచి భార్య సుమారు 5 సంవత్సరాలకు క్రితం విడిపోయి కళ్యాణ దుర్గంలో పిల్లలతో కలిసి నివాసం వుంటుంది, మృద్యుడు చంద్ర శేఖర్ ఒంటిరిగా వుంటూ అనంతపురం లో పెయింటింగ్ పని చేస్తూ వచ్చిన డబ్బు లతో మద్యం సేవిస్తూ ఎక్కడ పడితే అక్కడ నిద్రిస్తూ వుంటాడు ఈ క్రమంలో శనివారం రాత్రి మద్యం మత్తులో అరవింద్ నగర్ పార్క్‌లో సచి వాలయం పైన పడుకొని క్రిందకు దిగుతూ పడిపోయి పడిపోయాడా లేదా ఇతర కారణాల వలన ఏమైనా చనిపోయినట్లు తెలుస్తుంది, మృతిని భార్య శాంత భాయి ఇచ్చిన ఫిర్యాదుపై మరణానికి కారణం తెలియదు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేస్ రిజిస్టర్ చేశామని టూ టన్ .సిఐ .శ్రీకాంత్ యాదవ్ చెప్పారు.

## చెట్టు వచన శతకం వినూత్న ప్రయత్నం

అనంతపురం వైద్యం జులై 5 ప్రభాతవార్త
అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఉపాధ్యాయ భవన్లో చెట్టు వచన శతక పుస్తక పరిచయ సభ జరిగింది ఈ సందర్భంగా పలువురు వత్తులు మాట్లాడుతూ చెట్టు వచన శతకం వినూత్న ప్రయత్నమని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన శాంతి నారాయణ రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వచన శతకం రాసిన వారిలో జూటూరు షరీఫ్ రాయలసీమలో మొదటివాడని పేర్కొన్నారు. పర్యావరణ విధ్వంసాన్ని దృష్టిలో పెట్టుకొని రాసిన కావ్యమని, తన కావ్యం ద్వారా ప్రజలలో పర్యావరణ చైతన్యాన్ని నింపాడని అన్నారు. పుస్తక సమీక్షకుడు అంకె శ్రీనివాసులు మాట్లాడుతూ పర్యావరణ కవిత్వంలో జూటూరు షరీఫ్ రచించిన చెట్టు వచన శతకం మైలురాయి వంటిదని పేర్కొన్నారు .చెట్టును కేంద్రం గా చేసుకొని ప్రభావశీలంగా, కవితత్మాకంగా వచన శతకం రాయడం అభినందనీయమని స్లాఘించారు ఈ సందర్భంగా తరిమల అమరనాథరెడ్డి, మురళీకృష్ణ భరద్వాజ్, రాయుడు, శ్రీనివాసరెడ్డి, శ్యానసుందర శాస్త్రీ, సూర్యనారాయణరెడ్డి తమ ఆత్మీయ స్పందనలు తెలియచేశా రు ఈ సందర్భంగా జూటూరు షరీఫ్‌ను సాహితీ మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం షేక్ రియాజుద్దీన్ అహ్మద్ వందన సమర్పణ తో ముగిసిం ది
ఈ కార్యక్రమములో, ఆరసం ప్రధాన కార్యదర్శి తస్నీరు నాగేంద్ర, ఇంటాక్ కన్వీనర్ ఆర్ రాంకుమార్, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ గోవింద రాజులు, కొత్తపల్లి సురేష్, జెన్నే ఆనందకుమార్,కృష్ణమూర్తి, అప్పిరెడ్డి హరినాథరెడ్డి, చెట్ల ఈరన్న, శ్రీకాంత్, సౌరపు గోవింద్రాజులు,, విశ్వనా థరెడ్డి, గోసల నారాయణస్వామి, వన్నప్ప, రాలింగారెడ్డి,సఫారే రాజశేఖర్, షబ్నం, అల్లా బకష్, నరసింహం, నూరుల్లా, ఫకృద్దీన్, తదితరులు పాల్గొన్నారు


చెట్టు వచన శతక పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రచయితలు

## వెండి దేవునికి అట్టహాసంగా పానకాలు
### - స్వామివారికి పూల షెరా సమర్పించిన ఇల్లూరు మసూద్ పీరా కుటుంబ సభ్యులు


: పూల షెరా తీసుకెళ్తున్న దృశ్యం


వెండి దేవునికి చక్కెర చదివిస్తున్న మసూద్ పీరా, కుటుంబ సభ్యులు

శింగనమల, జులై 6 ప్రభాతవార్త
మండల కేంద్రంలో మొహరం ఉత్సవాల సందర్భంగా ఆదివారం కానిస్టేబుల్ ఇల్లూరు మసూద్ పీరా, వారి కుటుంబ సభ్యులు పూల షెరా, పానకాలు తీసుకుని ఇంటి నుంచి తప్పెట్లు, మేళాలతో అంగరంగ వైభవంగా వెండి దేవునికి సమర్పించారు. అనంతరం వెండి దేవునికి హజరత్ సయ్యద్ మసూద్ గాజీ స్వామి వారికి చెక్కెర చదివింపులు చేశారు. స్వామివారికి పానకాలు తీసుకురావడం చూడటానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు తరలి వచ్చారు. తాము కోరిన కోరికలు, తీరిన వారు వెండి దేవునికి తులాభారం రూపంలో చెక్కెర, బెల్లం లాంటివి ఇవ్వడం ఇక్కడి ఆనవాయితీ.

## గరుడ వాహన సేవలో శ్రీ పాండురంగస్వామి

పామిడి, జులై 06 ప్రభాతవార్త
శ్రీ రుక్మిణీ సమేత పాండురంగస్వామి ఆశాఢమాస బ్రహ్మోత్సవాల్లో బాగంగా ఆదివారం శ్రీ పాండురంగ స్వామి భక్తులకు గరుడ వాహన సేవలో దర్శనమిచ్చారు. శ్రీరంగ సుభేఫిర్కా భగవాన్‌దాస్ దేవాలయం నందు ప్రత్యేక పూజలు చేపట్టి శ్రీ పాండు రంగ స్వామిని గరుడ వాహనంపై పురు వీధుల్లో ఊరేగించారు. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకన్నారు. వాహన సేవలో పాల్గొంటున్న భక్తజనులు కోరిన వరాలను ప్రసాదిస్తాడని శాస్త్రాలు చెబుతుండగా మంగళవాయిద్యాలతో తమ ఇళ్ళ ముంగిటకు వస్తున్న శ్రీ పాండురంగస్వామిని ప్రజలు దర్శించుకుంటూ పూజలు చేపట్టి తీర్థప్రసాదాలను స్వీకరిస్తూ స్వామి వారి కృఫకు పాత్రులయ్యారు. ఈకార్యక్రమంలో దేవాదాయశాఖ కార్యనిర్వాహణాధికారి క్రిష్ణయ్య, శ్రీరంగ సుభేఫిర్కా భగవాన్‌దాస్ దేవాలయం, శ్రీరంగ సుభేఫిర్కా భావసార క్షత్రీయ సమాజ్ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


గరుడ వాహన సేవలో భక్తులకు దర్శనమిస్తున్న శ్రీ పాండురంగస్వామి

## అన్నదాన కార్యక్రమానికి నిత్యావసర వస్తువులు వితరణ

అనంతపురం వైద్యం, జూలై 5 ప్రభాతవార్త
గురుపౌర్ణమిని పురస్కరించుకుని శ్రీషిరిడి సాయిబాబా అన్నదాన సేవా సంఘం ఆధ్వర్యంలో గత 14 సంవత్స రాలుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి నిత్యావసర వస్తువులతో కూడిన అన్నదాన సామాగ్రితో షిరిడికి వాహనం ఆదివారం బయలుదేరింది. అనంతపురం నగరం నుండి వివిధ వర్గాల నుండి ఉచితంగా సేకరించిన వంట సామాగ్రితో కూడిన వాహనాన్ని అన్న దాన సేవాసంఘం సభ్యులు పూజలు నిర్వహించి జెండా ఊపి ప్రారం భించారు. దాదాపు నాలుగు రోజుల పాటు గురుపౌర్ణమి సందర్భంగా షిరిడి లో ఉదయం కాఫీతో మొదలై రాత్రి భోజనం వరకు నిత్యాన్నదాన కార్యక్ర మం ఉంటుందని వారు పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల నుండి గురుపౌర్ణమి సందర్భంగా షిరిడికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసే అన్నదాన కార్యక్రమంలో ప్రతి ఏడాది లక్షకు పైగా భక్తులు ప్రసాదాన్ని స్వీకరిస్తారని ఈ ఏడాది కూడా లక్షకు పైగా భక్తులు వచ్చే అవకాశాలు వున్నాయని వారు తెలిపారు.


షిర్డీకి నిత్యవసర వస్తువులతో బయలు దేరిన వాహనాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## గర్భిణీకి రక్తదానం

అనంతపురం వైద్యం, జులై 6 ప్రభాతవార్త
అనారోగ్యంతో బాధపడు తున్న గర్భిణీకి నారాయణ నాయక్ సేవ సంస్థ వ్యవస్థాప కులు నారాయణ నాయక్ బి పాజిటివ్ రక్తాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. అనంతపురం లోని ప్రభుత్వా సుపత్రిలో ఉన్న గర్భిణీ కి అత్యవసర పరిస్థితుల్లో రక్తం కావాలని నారాయణ నాయక్ కు ఫోన్ చేయగా వెంటనే స్పందించి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేశారు. రక్తదానం అనేది ప్రతి ఒక్కరూ చేయాల్సి న సామాజిక బాధ్యత రక్తం సరైన సమయంలో అందకపోవడం వల్ల ఆపదలో ఉన్న ఎంతోమంది తమ ప్రాణాలను కోల్పోతున్నారు రక్తదానం వల్ల ఆపదలో అత్యవసర సమయాల లో ఉన్న వారి ప్రాణాలను కాపాడడానికి తోడ్పడు తుంది అని నారాయణ నాయక్ తెలిపారు


రక్త దానం చేస్తున్న నారాయణ నాయక్

## లాడ్జుల్లో చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు - రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి

తాడిపత్రిరూరల్, జూలై 6 ప్రభాతవార్త
లాడ్జుల్లో చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి అన్నారు. తాడిపత్రి రూరల్ లిమిట్స్‌లోని లాడ్జిలను సిఐ శివగంగాధర్‌రెడ్డి ఆదివారం సాయంత్రం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లాడ్జిల్లో జరుగుతున్న వ్యవహారాలపై ఆరా తీశారు. అనుమానస్ప దంగా ఎవరైనా వ్యక్తులు లాడ్జిలలో కనిపిస్తే వెంటనే సమాచారం అందచేయాలని లాడ్జ నిర్వాహకులకు సిఐ తెలిపారు.


లాడ్జిలో తనిఖీలు చేస్తున్న పోలీసులు

## ఘనంగా ఏకలవ్య జయంతి వేడుకలు..!

రాప్తాడు, జులై 6 ప్రభాతవార్త
రాప్తాడు మండల పరిధిలోని కళాకారుల కాలనీలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ ఎరుకల సేవా సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు, ఏకలవ్య చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సాకే రాజశేఖర్ మాట్లా డుతూ.. ఎరుకల జాతి మూలపురుషుడు అయిన ఏకలవ్యుని జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేసినారు. ఎన్ని ప్రభుత్వాలు మారి న ఎంతోమంది నాయకులు మారినా మా ఎరుకల జాతి అభివృద్ధికి నోచుకో లేదు అని కేవలం మమ్మల్ని ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సాకే రాధిక, పులివెందుల ఆది, సాకే పవన్ కుమార్, కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.


ఏకలవ్య జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

## గంజాయి పట్టివేత

అనంతపురం వైద్యం, జులై 6 ప్రభాతవార్త
అనంతపురం నగరంలోని టీవీ టవర్ వద్ద షికారి శివమ్మ అనే మహిళ వద్ద నుండి 430 గ్రాముల గంజాయిని ప్రొఫిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు అనంతపురం ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యం లో దాడులు నిర్వహించి గంజాయి విక్రయితను అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు


పట్టుబడిన గంజాయి తో ఎక్సైజ్ శాఖ సిబ్బంది

## ఘనంగా శ్యాంప్రసాద్‌ముఖర్జీ జయంతి వేడుకలు

తాడిపత్రిటౌన్, జులై 6 ప్రభాతవార్త
జనసంఘ వ్యవస్థాపకులు, గొప్ప దేశభక్తుడు, దార్శనికుడు డాక్టర్ శ్యాంప్ర సాద్‌ముఖర్జీ జయంతిని ఆదివారం స్థానిక బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంకాల్‌రెడ్డి మాట్లాడు తూ భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత కూడా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జమ్మూ కాశ్మీర్లో రెండు చట్టాలు, రెండు జెండాలు, ఇద్దరు ప్రధాన మంత్రులు ఉండేవారని శ్యాంప్రసాద్‌ముఖర్జీ "ఏక్ దేశ్ మే దో విధాన్, దో నిషాన్, దో ప్రధాన్" నహి చలేగా నహి చలేగా అనే నినాదంతో ఎన్నో ఉద్యమాలు చేసి సుందరమైన కాశ్మీరం కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన గొప్ప వ్యక్తి శ్యాంప్రసాద్‌ముఖర్జీ అని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పూర్వపు జిల్లా ఉపాధ్యక్షులు సింగరి లక్ష్మీనారాయణ, గ్రంథాలయ కన్వీనర్ పి.గంగాధర్‌యాదవ్, పట్టణ, రూరల్ అధ్యక్షులు కృష్ణమోహన్‌రాజు, శేషానందరెడ్డి, పూర్వపు అధ్యక్షులు రాంబాబు, ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి శివ, సంజీవ, కార్యకర్తలు పాల్గొన్నారు.


శ్యాంప్రసాద్‌ముఖర్జీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## యువ కవికి ఘన సత్కారం


సన్మానిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, జులై 6 ప్రభాతవార్త
తాడిపత్రి మండలం చిన్నపొలమడ గ్రామానికి చెందిన తెలుగు యువ కవి పేట బాలాజీని ఆదివారం అనంతపురంలోని సెంట్రల్ లైబ్రరీ హాల్‌లో లేపాక్షి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో భాగంగా ఘన ంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తన కవిత్వాన్ని గుర్తిస్తూ, కవితా పాఠవానికి గుర్తింపునిస్తూ తనను ఈ విధంగా సత్కరించిన లేపాక్షి ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలియచేశారు.

## మొహరం వేడుకలకు హాజరైన బండారు లీలావతి కుటుంబ సభ్యులు

శింగనమల, జులై 6 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని మొహరం ఉత్సవాలకు ఆదివారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తల్లి టీడీపీ సీనియర్ నాయకురాలు బండారు లీలావతి కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి చావిడిని సందర్శించి చక్కెర చదివింపులు చేయించారు. ముడుపులుగా వెండి గొడుగులు చెల్లించారు.
ఈ సందర్భంగా బండారు లీలావతి మాట్లాడుతూ.. ఈ ఏడాది కూడా తన స్వగ్రామమైన శింగనమలలోని ప్రతి పీర్ల చావిడిని సందర్శించి ప్రతి చావిడిలోనూ చక్కెర చదివింపులు చేసి ప్రార్థనలు నిర్వహించడంతోపాటు ముడుపులు చెల్లించడం జరుగుతోంద న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సకాలంలో వర్షాలు భాగా కురిసి పంటలు పుష్కలంగా పండేలా స్వామివారిని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు. వారి వెంట బండారు రవికుమార్, బండారు కిన్నెరశ్రీ, బండారు సాయిపవన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


స్వామివారికి చదివిస్తున్న బండారు లీలావతి కుటుంబ సభ్యులు

## 27వవార్డులో సుపరిపాలనలో తొలి అడుగు

తాడిపత్రిటౌన్, జులై 6 ప్రభాతవార్త
పట్టణంలోని 27వవార్డులో ఆదివారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని కౌన్సిలర్ రేష్మ పర్వీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల కరపత్రాలను ఇంటింటికి వెళ్లి అందచేస్తూ పథకాల గురించి వివరించారు.


ప్రభుత్వ పథకాల కరపత్రం అందచేస్తున్న దృశ్యం

**MISSING OF DOCUMENTS**
This is to inform you that "PENAKALAPATI PRADEEP" R/o 6-221, Chitravathi road, Puttaparthi. Missing one bag of documents.
1. Sale Deed No: 1737/2009 dated **10-07-2009,** 2. 2470/2009 **dated 10-09-2009,** 3. 3372/2009 dated **19-10-2009,** 4. 3373/2009 dated **19-10-2009,** 5.1285/2010 dated **10-05-2010,** 6. 2825/2010 dated **01-11-2010.** Land conversation documents No: 1515/2017 dated **22-07-2017** development agreement come power of attorney No: 1679/2017 dated **28-07-2017** land conversion order R. Dis No.1515/ 2027/B dated22-07-2017 PUDA approved plan BA No.108/2017/PUDA/ PTP dated 09-08-2017 building permission sanction letter by Puda permit No 05/2017/PUDA/PTP along with this Advocate search report, Few other deeds, Compromise Degree, Occupancy certificate, Approval from local authorities for Bore Well, while he was travelling by an Auto from KN Palli to RTC bus stand Puttaparthi. He missed the above-mentioned documents. On this matter, he filed a case in Puttaparthi urban police station, and hence police issued "NOT TRACED CERTIFICATE."

**CHANGE OF NAME**
I, **Appecharla Venugopal Reddy** (old name) **C/o Appecherla Chinnapa Reddy,** D.no. 1-146, B Kothapalli. VTC :Podaralla, Kothapalli (Post) Ananthapuramu (Dist) A.P. Pin:515731, I have changed my name to **Appecharla Venugopal Reddy** (old name) To **Appecherla Venugopal Reddy** (New name) Hence forth I am being called as **Appecherla Venugopal Reddy** for all purposes.

**CHANGE OF NAME**
I, **Appecharla Kamakshi** (old name) **C/o Appecherla Venugopal Reddy,** D.no. 1-146, B Kothapalli, VTC :Podaralla, Kothapalli (Post) Ananthapuramu. (Dist), A. P. Pin: 515731, I have changed my name to **Appecharla Kamakshi** (old name) To **Appecherla Kamakshi** (New name) Hence forth I am being called as **Appecherla Kamakshi** for all purposes.

04ATP06_04ATP06.qxd 06-07-2025 PM 10:45 Page 1



## అంజన్నను దర్శించుకున్న జిల్లా కలెక్టర్

గుంతకల్లు, జులై 6 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయ స్వామిని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ దంపతులు ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనువంశిక ధర్మకర్త కె.సుగుణమ్మ, ఆలయ అధికారులు, పర్య వేక్షకులు పి.వెంకటేశులు, వేద పండితులు ప్రధాన అర్చకులు రాఘవాచార్యులు వారికి స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రం, తీర్థప్రసాదాలు అందచేశారు. అనంతరం కలెక్టర్ దంపతులు సమీపంలోని శ్రీలక్ష్మీనారాయ ణస్వామి రాతి దేవాలయంలో తొలి ఏకాదశి వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త తలారి పరుశురాముడు శాలువాతో సన్మానించి, స్వామి వారి పట్టు వస్త్రాలు, లడ్డు, స్థల చరిత్రకు సంబంధించిన పుస్తకాలు అందచేశారు.



కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో జిల్లా కలెక్టర్ దంపతులు



కలెక్టర్ దంపతులను సన్మానిస్తున్న ధర్మకర్త తలారి పరుశురాముడు

## మద్యం జోరు..పట్టించుకునేవారు లేరు..!

### : ఊరూరా గొలుసులు..ఊరుకుంటేనే పైసలు

### - అధిక ధరలకు విక్రయాలు..మామూళ్ల మత్తులో అధికారులు

యాడికి(తాడిపత్రి), జులై 6, ప్రభాతవార్త :

'తాగితే నేరం..విక్రయిస్తే వ్యాపారం. తాగిస్తే నజరానా..తాగేస్తే జరిమానా.పాలకుల నకరాలు ప్రజలే బకరాలు.'అక్కడక్కడ మందు బాబుల నోటి నుంచి తరచూ వినిపించే సత్యాలివి. ఇలాంటి సత్యాలు పలికే మందు బాబులను మరింత మచ్చిక చేసుకోవ డానికేనేమో నాణ్యమైన మద్యం తక్కువ ధరకే అంది స్తామని కొలువుదీరిన కూటమి ప్రభుత్వం క్షేత్రస్థాయిలో కొన్నిచోట్ల అమలు చేయలేక చేతులెత్తేసింది. గొలుసు దుకాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకురావడం, అధిక ధరలకు మద్యం విక్రయించడంతో మద్యం ప్రియులు కూటమి ప్రభుత్వంపై విమర్శలు ఎక్కు పెడుతున్నారు. యాడికి మండలంలో ఊరూరా గొలుసు దుకాణం ఏర్పడటంతో అబ్కారీ శాఖ అలుసుగా మారిందని, యాడికి, రాయలచెరువుల్లో అధిక ధరలకు విక్రయి స్తున్నా అధికారులు మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్నారని మందుబా బులు విమర్శిస్తున్నారు. యాడికి మండలంలో యాడికిలోని కుంటలో రెండు, పాత పోలీసు స్టేషన్ వద్ద ఒకటి,రాయల చెరువులోని చందనగేటు, బోయవీధి, కొత్త కొట్టాలు, పెట్రోలు బంకుల కూడలి, వేములపాడులోని ప్రధాన కూడలి, పెద్దపేటలో ప్రధాన రహదారి, కోనుప్పలపాడు ఇలా ఒకటే మిటి పల్లెపల్లెలో..ప్రధాన వీధుల్లో కూరగాయల అంగళ్లతో బెల్టు షాపులు పోటీ పడుతున్నాయంటేఅబ్కారీ శాఖ ఏ స్థాయిలో విధులు నిర్వహిస్తోందో ఇట్టే అర్థమవుతోంది.

ఇక గుత్తి సర్కిల్‌కు కొత్తగా వచ్చిన ఓ అధికారి..వచ్చిన కొత్తలో అధిక ధరల విక్రయాలకు ఆమోదించక పోయినా..ఆ తర్వాత ఏమి జరిగిందో అంతర్గతంగా ఆమోదం తెలిపినట్లు వాదనలు వినిపిస్తున్నాయి. అధికారులు గొలుసు దుకాణాల ముంగిట నుంచి వెళుతున్నా అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై జ నం విమర్శలు వ్యక్తం చేస్తు న్నారు. అధికంగా అమ్ముడు పోయే మాన్సన్ హౌస్, ఓల్డ్ అడ్మిరల్, ఎమ్‌సీ బ్రాందీలతో పాటు ఐబీ, ఎమ్‌సీ విస్కీ, కింగ్‌ఫిషర్ బీరు సీసాలపై రూ. 10లు అధికంగా వసూలు చేస్తు న్నారని మందు బాబులు తిట్టి పోస్తున్నారు. మండల వ్యాప్తం గా ఇలా అధిక ధరలకు విక్ర యించే సొమ్ము రోజుకు రూ. 30 వేలకు పైగా ఉంటుందని, ఆ లెక్కన నెలకు రూ. 9 లక్షలకు పైగా మద్యం ప్రియుల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక విక్రయ వేళల సంగతి అడిగేవారే లేరు. రాత్రి 11 గంటలైనా విక్రయిస్తూనే ఉంటారని, ఆ సమయంలో బెల్టు షాపుల నిర్వహ కులు తమకు అవసంమైన మద్యాన్ని కొనుగోలు చేసి మరుసటి రోజు మద్య ం దుకాణాలు తెరిచేలోగా మరో రూ. 10లు అదనంగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇలా ఏ విధంగా చూసి నా తమ జేబులే గుళ్లవుతు న్నాయని, అధిక ధరల విక్రయాలు అరికట్ట కపోతే మద్యం దుకాణాల వద్ద గొడవలకు దిగాల్సి వస్తుందని పలువురు మద్యం బాబులు పేర్కొంటు న్నారు. ఇకనైనా అబ్కారీ శాఖ తన అలసత్వాన్ని వీడి అధిక ధరలను, గొలుసు దుకాణాలను, విక్రయ వేళలను కట్టడి చేయాలని పలువురు కోరుతున్నారు.



గొలుసు దుకాణం ముందే వెళుతున్నా అటువైపు చూడని అబ్కారీ అధికారులు

## టవర్ క్లాక్ ఫ్లైఓవర్‌కు"ఏకలవ్య" పేరు పెట్టాలి - ఎరుకుల కులస్థులు డిమాండ్

అనంతపురం జులై 6 ప్రభాతవార్త

సాధన, ఏకగ్రతలతో లక్ష్యాన్ని సాధించవచ్చని చాటిచెప్పిన మహనీయుడు ఏకలవ్యుడు అని ఎరుకల కులస్తులు కొనియాడారు. ఆదివారం స్థానిక అశోక్ నగర్‌లో ఉన్న ఉర్దూ స్కూల్ దగ్గర ఘనంగా ఏకలవ్యుని జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరుకుల సంఘం నేతలు వై. వెంకటరామయ్య, రామాంజినేయులు, గుజ్జల మనోహర్ ల ఆధ్వర్యంలో ఎరుకుల మూల పురుషుడైన ఏకలవ్యుని చిత్రపటానికి పూల మాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వురు ఎరుకల సంఘ నేతలు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఏకల వ్య విగ్రహం ఏర్పాటు చేయాలని, నగరంలో నిర్మించిన ఫ్లైఓవర్‌కు "ఏకలవ్య" నామకరణం చేయాలని ప్రధానంగా ఏకలవ్య జయంతిని ప్రభు త్వమే అధికారికంగా నిర్వహించి, ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటిం చాలని వారు డిమాండ్ చేశారు. అలాగే మునిసిపల్ కార్పొరేషన్ లో 28వ డివిజన్ ను రోస్టర్ ప్రకారం ఎస్టీలకు రిజర్వ్ చేయాలన్నారు. ఆంక్షలు లేకుండా ప్రతి ఎస్టీ కుటుంబానికి ఎస్టీ సర్టిఫికెట్ ఆధారంగా 300 యూనిట్ల ఉచిత విద్యు త్‌ను అందించాల న్నారు. అలాగే ఎరుకుల కార్పొరేషన్‌కి ప్రత్యేక నిధులు కేటాయించి, పేద ఎరుకులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జయ ంతి వేడుకలు గిరిజనుల ఐక్యత, సాంస్కృతిక అవగాహనను చాటిచెప్పాయని ఆనందం వ్యక్తం చేశారు. గిరిజనుల సమాజ అభివృద్ధికి సంబంధించిన అనేక డిమాండ్లను ముందుకు తీసుకురావడం శుభప్రదమన్నారు. గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఈ వేడుకలు నిలిచా యని, ఎరుకల ఉనికిని నిలిపే దిశగా ప్రతి ఒక్కరి కృషి అభినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సాకే చిరంజీవి, గుంతకల్ రెవిన్యూ డివిజన్ సభ్యుడు, సాకే గోవిందు, ఏపీ ఎరుకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎబ్బిలి శ్రీరాములు, యువసైన్యం అధ్యక్షుడు పోలా వీరలతో పాటు ఎరుకుల సామాజిక నేతలు, స్థానిక గిరిజన కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





ఏకలవిని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం వేదిక్కుపై మాట్లాడుతున్న ఎరుకుల సంఘం నాయకులు

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

పుట్లూరు, జూలై 6 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా మండలంలోని ఏ.కొండాపురం గ్రామంలో ఆదివారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాలొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా దీపం-2 పథకం కింద మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందచేయడం జరుగుతోందన్నారు. పింఛన్లను 3 వేల నుండి 4 వేలకు పెంచి ప్రతి నెలా 1వతేదీ ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేయడం జరుగుతోందన్నారు.

రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద త్వరలో వారి ఖాతాలకు నగదు జమ చేయడం జరుగు తుం దన్నారు. తల్లికి వందనం పథకం కింద ఇంటిలో ఎంత మంది పిల్లలు చదుకుంటే అంత మందికి పథకం వర్తింప చేస్తూ తల్లుల ఖాతాలకు నగదు జమ చేయడం జరిగిందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి చూడలేద న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధిలో భాగాల్లో గ్రామాల్లో మౌళిక సదుపాయాలైన సిసి రోడ్లు, తాగునీటిని కల్పిస్తూ అభివృద్ధి బాట పట్టిస్తున్నార న్నారు. పాడి రైతులకు మినీ గోకులం షెడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ అలి వేలమ్మ, డిప్యూటి తహశీల్దార్ బాష, ఎంఇఒ శ్రీదేవి, ట్రాన్స్‌కో ఏఇ సుదర్శన్‌రెడ్డి, మండల కన్వీనర్ బాలరం గయ్య, నాయ కులు కులశేఖ ర్‌రెడ్డి, సుదర్శ న్‌నాయుడు, ఎల్‌కె చెన్నారెడ్డి, శ్రీనివా సులు నాయుడు, శ్రీపతి నాయు డు, బ్రహ్మయ్య, గోవర్ధన్‌రాజు, చంద్ర, చంద్ర దండు ప్రకాష్ నాయుడు, రామ్మోహన్‌రెడ్డి, రంగయ్య, భాస్కర్‌నా యుడు, శివనా రాయణరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రామాంజి, వేణు, బాలాపురం శ్రీనివాసులు నాయుడు, శివశంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాల కరపత్రాలను అందచేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

## ఏఎఫ్ ఎకాలజీ మల్లారెడ్డికి సైబర్ నేరగాళ్ల టోకరా

### - మొబైల్ హ్యాక్ చేసి రూ.8.50 లక్షల అపహరణ

అనంతపురం, జూలై 6 ప్రభాతవార్త బ్యూరో

ఏఎఫ్ ఎ కాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి సైబర్ నేరస్తుల ఉచ్చులో పడ్డారు. రూ.8.50 లక్షల డబ్బు పోగొట్టుకున్నారు. ఇటుకలపల్లి ఎస్‌ఐ విజయ్‌కుమార్ తెలిపిన మేరకు, ఐదు రోజుల క్రితం మల్లారెడ్డి మొబైల్‌కు కిసాన్ రైతు పేరుతో ఏపికే ఫైలు వచ్చింది. మల్లారెడ్డి ఆ ఫైలు ఓపెన్ చేయగా ఆయన మొబైల్ హ్యాక్ అయింది. ఆ తర్వాత మల్లారెడ్డి బ్యాంకు ఖాతాలో ఉన్న రూ.8.50 లక్షలు హ్యాకర్లు వేరే అకౌంట్‌కు బదిలీ చేసుకున్నారు.

గుర్తించిన మల్లారెడ్డి మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. రైతు కిసాన్ పేరుతో వచ్చే ఫైళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని ఎస్‌ఐ విజయ్‌కుమార్ సూచించారు. మొబైల్ ఒక సారి హ్యాక్ చేశ్గారంటే సమాచారం మొత్తం కొల్లగొడతారని, ఆండ్రాయిడ్ ఫోన్లు వాడేవారు జాగ్రత్తగా ఉండాలన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జట్ల ఎంపికలు పూర్తి



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన జిల్లా జట్టు

అనంతపురం, జూలై 6 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రస్థాయి సీనియర్ బేస్ బాల్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్లను ఆదివారం ఎ ంపిక చేయడం జరిగింది. ఆమెచ్యూర్ బేస్ బాల్ అసోషియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ట్స్ కాలేజీ క్రీడా మైదానంలో ఈ ఎంపిక పోటీలు జరిగాయి. ఎంపికైన క్రీడాకారులు జులై 12 నుంచి 14వ తేది వరకు శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని అనంతపురం జిల్లా బేస్ బాల్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి నవీన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కాలేజీ లెక్చరర్ అయినటువంటి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. క్రీడాకారులు మంచి ప్రదర్శన కనబర్చి జిల్లాకి పథకం సాధించాలని అలాగే జాతీయ స్థాయి పోటీలకి ఎంపిక కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బేస్‌బాల్ అసోషియేషన్ అధ్యక్షులు ఓబుళేసు, ఉపాధ్యక్షులు తిప్పలూరి సుధీర్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరీ సంతోష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గూగూడు కుళ్లాయిస్వామి బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక బస్సులు

### - రీజనల్ మేనేజర్ సుమంత్ ఆర్ ఆదోని

అనంతపురం కలెక్టరేట్, జూలై 6 ప్రభాతవార్త

గూగూడు కుళ్ళాయిస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏపి ఎస్ఆర్టీసి ప్రయాణీకుల సౌక ర్యం కొరకు అనంతపురం, తాడి పత్రి, ధర్మవరం నుండి నార్పల మీదుగా గూగూడుకు 65 బస్సు లు తిప్పినట్లు ఆర్టీసి రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్ ఆదోని తెలిపారు. అదేవిధంగా సోమవారం గూగూడు కుళ్ళాయిస్వామివారి అగ్నిగుండ ప్రవేశం మరియు జలధి పోవుట కార్యక్రమానికి కూడా 75 బస్సులు నడపనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలియచేశారు.

## సీమ వచనశతక తొలికవి డా.జూటూరు షరీఫ్

### - "చెట్టు" పుస్తకావిష్కరణలో వక్తల ప్రశంస

అనంతపురం, జూలై 6 ప్రభాతవార్త బ్యూరో

రాయలసీమ ఆధునిక సాహిత్యంలో వచనశతకం రాసిన తొలికవి డాక్టర్ జూటూరి షరీఫ్ అని పలువురు వక్తలు పేర్కొన్నారు. డా.జూటూరు షరీఫ్ రచించిన వచన శతకం "చెట్టు" పుస్తకావిష్కరణ కార్యక్రమం అభ్యుదయ రచయితల సంఘం (అరసం) జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. స్థానిక ఉపాధ్యాయ భవన్ లో ఏర్పాటైన సభకు అరసం జిల్లా గౌరవాధ్యక్షులు, కథారచయిత ఉప్పరపాటి వెంకటేశులు అధ్యక్షత వహించారు. సీనియర్ కథా, నవలా రచయిత డా.శాంతినారాయణ ముఖ్య అతిథిగా హాజరై శతకాన్ని ఆవిష్కరించారు. విశిష్ట అతిథిగా అరసం రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి విచ్చేసి తనదైన శైలిలో సందేశమిచ్చారు. కవి, విమర్శకులు, ఉపన్యాసకులు డా.అంకె శ్రీనివాసులు పుస్తక సమీక్ష చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ..వచన శతకకం వినూత్న మన్నారు. వచన శతకం రాసిన వారిలో జూటూరు షరీఫ్ రాయలసీమలో మొదటివాడని శాంతినారాయణ పేర్కొన్నారు. పర్యావరణ విధ్వంసాన్ని దృష్టిలో పెట్టుకొని రాసిన కావ్యమని, తన కావ్యం ద్వారా ప్రజలలో పర్యావరణ చైతన్యాన్ని జూటూరు షరీఫ్ నింపాడని ఆచార్య రాచపాలెం చంద్రశేఖ రరెడ్డి పేర్కొన్నారు. పుస్తక సమీక్షకుడు అంకె శ్రీనివా సులు మాట్లాడుతూ.. పర్యావరణ కవిత్వం లో జూటూరు షరీఫ్ రచించిన చెట్టు వచన శతకం మైలురాయి వంటి దని పేర్కొన్నారు. చెట్టును కేంద్రంగా చేసుకొని ప్రభావశీలంగా, కవితాత్మకంగా వచన శతకం రాయడం అభినంద నీయమనిఫించారు. ఈ సందర్భంగా తరిమల అమ రనాథరెడ్డి, గుంటి మురళీకృష్ణ భరద్వాజ్, రాయుడు, శ్రీనివాసరెడ్డి, శ్యామ సుందరశాస్త్రీ, సూర్య నారాయణరెడ్డి తమ ఆత్మీయ స్పందనలు తెలియ చేశారు. అనంతరం జూటూరు షరీఫ్ ను సాహితీ మిత్రులు ఘనంగా సన్మానించారు. విశ్రాంత ప్రధానో పాధ్యాయులు, కవి షేక్ రియాజుద్దీన్ అహ్మద్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమములో అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి తన్నీరు నాగేంద్ర, ఇంటాక్ కన్వీనర్ ఆర్. రాంకుమార్, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ గోవింద రాజులు, జిరసం అధ్యక్షులు కొత్తపల్లి సురేష్, జెన్నే ఆనందకుమార్, కృష్ణమూర్తి, అప్పిరెడ్డి హరినాథరెడ్డి, చెట్ల ఈరన్న, శ్రీకాంత్, సొరపు గోవిం దాజులు, విశ్వనాథరెడ్డి, గోసల నారాయణస్వామి, వన్నప్ప, రామలింగారెడ్డి, సఫారే రాజశేఖర్, షబ్నం, అల్లాబకష్, నరసింహం, నూరుల్లా, ఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



చెట్టు పుస్తకావిష్కరణ చేస్తున్న ఆచార్య రాచపాలెం, శాంతినారాయణ, షరీఫ్, వెంకటేశులు, శ్రీనివాస్.

## ఉద్యోగుల ఆర్థిక విషయాలపై ఉద్యమిస్తాం - ఆపస్ నేతలు

అనంతపురం న్యూటౌన్, జులై 6 ప్రభాతవార్త

ప్రభుత్వం నుండి రావాల్సి న ఆర్థిక విషయాలపై ఉద్యమించాల్సి న సమయం ఆసన్నమైందని, ముఖ్యంగా 25 వేల కోట్లకు పైగా ఆర్థిక బకాయిలు విడుదల చేయడం, ఐదు పెండింగ్ డిఏలు విడుదల చేయడం, పిఆర్సి కమిషన్ వేసి మధ్యంతర భృతి (ఐఆర్) 30 ప్రకటించడం వంటి ఆర్థిక విషయాలపై కార్యాచరణ రూపొందించి అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలను కలుపుకొని ఉద్యమిస్తామని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) రాష్ట్ర అధ్యక్షులు శవన్నగారి బాలాజీ పేర్కొన్నారు. ఆదివారం ధర్మవరం పట్టణంలో ఓ ప్రైవేటు పాఠశాలలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆపస్ ఉమ్మడి అనంతపురం జిల్లా శాఖ సమావేశంలో ఆపస్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.బాలాజీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత ప్రభుత్వంలో ఉద్యోగులు వెతికిపోయి నూతన ప్రభుత్వం వైపు ఆశగా ఎదురుచూస్తు న్నారని, ఒక సంవత్సరం గడుస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు సంబంధించి ఆర్థిక విషయాలపై ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేకపోవడం పై ఆందో ళన వ్యక్తం చేస్తున్నామని, ఇకనైనా ప్రభుత్వం త్వరలో తీసుకుని ఉద్యోగులకు రావాల్సి న 25 వేల కోట్ల ఆర్థిక బకాయిలు విడుదలకు సంబంధించిన షెడ్యూల్ విడుదల చేయాలని, 12వ వేతన సవరణకు సంబంధించి వెంటనే సిట్టింగ్ జడ్జితో ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని, జూలై 2022 నుంచి వర్తించేలా 30 మధ్యంతర మృతి (ఐ ఆర్) ప్రకటించాలని , బకాయి పడ్డ ఐదు డి ఏ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో త్వరలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంఘాలన్నింటినీ కలుపుకొని ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో అధ్యక్షత వహించిన సత్యసాయి జిల్లా అధ్యక్షుడు అమర చంద్రబాబు గారు మాట్లాడుతూ.. విద్యాశాఖ వింత పోకడలతో నడుస్తున్నదని, ఐచ్ఛిక సెలవులను ఎప్పుడూ లేనివిధంగా వ్యక్తిగతంగా వాడుకోవాలనడం, మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్లో ఇతర డిపార్ట్మెంట్ అధికారుల జోక్యం కల్పించడం, ఉపాధ్యాయులపై అనవసరపు భారం మోపడం, విద్యా శక్తి పేరుతో సాయంత్రం నాలుగు నుంచి ఐదు గంటల వరకు నిర్వహించడం వంటి విషయాల వల్ల ఉపాధ్యాయుల తీవ్ర వ్యతిరేకత వాటిల్లుతున్న దని, వెంటనే విద్యాశాఖ మంత్రి కల్పించుకుని ఉపాధ్యాయ సం ఘాల సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసి దిద్దుబాటు చర్య లు చేపట్టాలని కోరారు. అనం తపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రి స్వామి మాట్లాడుతూ.. సిపిఎస్ రద్దు, 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ అమలు, హెల్త్ కార్డుల తో మెరుగైన వైద్యం వాటి సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి అన్నారు. సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ బాబు మాట్లాడుతూ.. ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేసి అన్ని కేడర్ల ప్రమోషన్ ఇవ్వాలని, హై స్కూల్ ప్లస్లలో ఖాళీగా ఉన్న పీజీటీ పోస్టులను భర్తీ చేయాలని, జూనియర్ లెక్చరర్ల ప్రమోషన్లు ఉపాధ్యా యులకు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర గౌరవ సలహాదా రుడు వెంకటేశ్వర ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి రాజేంద్రప్రసాద్, సీనియర్ నాయకులు భాస్కరయ్య, జిల్లా ఉపాధ్యక్షులు హర్షవర్ధన్, పిఎస్‌పి నాయుడు, జిల్లా కార్యదర్శులు రమేష్, వెంకటేష్, జిల్లా మహిళా కన్వీనర్లు శ్రీమతి మంజుశ్రీ, శ్రీమతి సుజనారాణి, జిల్లా కోశాధికారి అన్న అరవింద్, జిల్లా నాయకులు ప్రసన్న లక్ష్మి, చిక్కీరప్ప, శ్రీనివాస్ నాయక్, మల్లికార్జున, శ్రీనివాసులు, ఈతప్ప తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆపస్ నేతలు

## జన విజ్ఞాన వేదిక జిల్లా మహాసభ

అనంతపురం న్యూటౌన్, జులై 6 ప్రభాతవార్త

స్థానిక గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్‌లో జన విజా ఒన వేదిక జిల్లా మహాసభ నిర్వహించారు. ఈ సభకు స్టేట్ సెక్రటరీ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన చిన్ననాటి మిత్రుడు అయినటువంటి జనవిజ్ఞాన వేదిక స్టేట్ సెక్రటరీ గోపాల్ నాయక్ ఆహ్వానం మేరకు.. వెళ్లి ప్రసంగించారు. ఆ ప్రసంగంలో శాస్త్రీయత, సైన్స్ మరియు జ్ఞానేంద్రియాలు మూఢనమ్మకాల గురించి వివరించారు. సమాజంలో మూఢనమ్మకాలు వల్ల ఎంత నష్టపోతున్నాం... కరోనా సమయంలో కూడా ఈ మూఢనమ్మకాలు అనగా నిమ్మకాయలు మంత్రించి ఇవ్వడం, మంత్రాలు, తంత్రాలు చిలక జోస్యం, నిమ్మకాయలు కట్టించుకోవడం, జ్యోతిష్యాలు ఇవన్నీ ఏవియు పని చేయలేదు కేవలం సైన్స్ మాత్రమే పనిచేసిందన్నారు. కరోనా నుంచి కేవలం శాస్త్రీయత, సైన్స్ మనల్ని కాపాడినది అని తన ప్రసంగంలో చెప్పారు. తన చిన్ననాటి మిత్రుడు రిజుజు జనరల్ సెక్రటరీ, గోపాల్‌ని శ్రీనివాసలు రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ గోవిందరాజులు, మిగతా జన విజ్ఞాన వేదిక నాయకులు టీచర్స్ అందరూ కలిసి ఆయనను ఘనంగా సన్మానించడం జరిగినది.



మాట్లాడుతున్న జనవిజ్ఞాన వేదిక స్టేట్ సెక్రెటరీ శ్రీనివాసులు

## నల్లాని రాజేశ్వరి సేవలకు విశిష్ట గుర్తింపు - ఘనంగా చెన్నైలో జాతీయ అవార్డు ప్రదానం

అనంతపురం, జూలై 6 ప్రభాతవార్త బ్యూరో

ప్రముఖ సామాజికవేత్త, కాలమిస్ట్ నల్లాని రాజేశ్వరి సేవలకు విశిష్ట గుర్తింపు లభించింది. చెన్నైలోని మద్రాస్ క్రిస్టియన్ కాలేజీ ఆడిటోరియంలో ఆదివారం "దక్షిణ భారత మహిళా విజేత 2025" పురస్కారాన్ని ఆమె అందుకున్నారు. గత ఏడాది ఇదే అవార్డు ఆర్డీటి డైరెక్టర్ విశాల ఫెర్రర్ మహిళా సాధికారత విభాగంలో దక్కించుకున్నారు. విద్య, సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవారంగాల్లో నల్లాని రాజేశ్వరి అందిస్తున్న బహుముఖ సేవలకు ఈసారి లభించింది. అంతర్జాతీయ మానవహక్కుల సంస్థ తమిళనాడు రాష్ట్ర శాఖ, ట్వెల్ మేగజైన్, గ్లోబల్ పింక్ ఆర్మీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ తమిళనాడు కర్ణాటక కేరళ రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రముఖ మహిళలు పాల్గొన్నారు. నల్లానికి ప్రతిష్టాత్మక అవార్డు దక్కడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. తన సేవలను గుర్తించి జాతీయస్థాయి అవార్డుకు ఎంపిక చేసిన కమిటీకి రాజేశ్వరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




అవార్డును స్వీకరిస్తున్న నల్లాని రాజేశ్వరి

## వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

### - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, జులై 6 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిలుగా నియమితులైన వెన్నం శివారెడ్డి వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. తన నియామకానికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా పని చేయాలని సూచించారు. వైసిపి పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని టిడిపి ప్రభుత్వం వాటిని నిర్వీర్య ం చేసిన తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో కొనసాగిస్తున్న అరాచక పాలనపై పోరాటాలు చేయాల న్నారు. పార్టీలో కష్టపడే ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో వైసిపి మరోమారు అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.



వైసిపి జిల్లా అధ్యక్షులు అనంతను సన్మానిస్తున్న వెన్నం శివారెడ్డి

## మహావిష్ణువు పాలకడలిపై పవలించిన రోజు తొలి ఏకాదశి - ఘనంగా తొలి ఏకాదశి

### - ప్రత్యేకాలంకరణ శ్రీదేవి భూదేవి సహిత లక్ష్మినారాయణస్వామి ప్రాకారోత్సవం

పామిడి, జులై 06 ప్రభాతవార్త

తొలి ఏకాదశిని శయన ఏకాదశిగా పిలుస్తారని మహావిష్ణువు పాలకడలిపై పవలించిన రోజు కావటం ఒక విశిష్ఠత అని అర్చకులు విశ్వనాథశర్మ పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ అనంత గజ గరుడ లక్ష్మినారాయణస్వామి దేవాలయం నందు ఆదివారం తొలి ఏకాదశిని ఘనంగా నిర్వహించారు. స్వాముల వారిని ప్రత్యేకంగా అలంకరించిన అర్చకులు అభిశేఖం అర్చనలు విశేష పూజలు చేపట్టారు. భక్తాదులు విష్ణు సహస్ర నామ పారాయణం పఠిస్తూ భక్తిగీతాలాపన గావించారు. మూలవిరాట్‌కు పూలతో ప్రత్యేక అలంకరణ చేశారు. శ్రీదేవి భూదేవి సహిత లక్ష్మినారాయణస్వామి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఉంచి గోవింద నామ స్మరణల మధ్య ఆలయం చుట్టూ ప్రాకారోత్సవం జరిగింది. పూర్వం సంవత్సరాన్ని తొలి ఏకాదశిన ప్రారంభించేవారని అన్నారు. తొలి ఏకాదశిని పురష్కరించుకని పెద్దఎత్తున దేవాలయానిక చేరుకున్న భక్తులు పూజలు చేపట్టి స్వాముల వారి కృఫకు పాత్రులవుతూ తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఇదిలా వుండగా శ్రీరంగ సుభేఫిర్కా వారి విఠోబ ఆలయంలో తొలి ఏకాదశిని పురష్కరించకుని అభిషేకం అర్చనలు కలశ స్థాపన ద్వజారోపణ ప్రాకారోత్సవం నివేదన హారతి అన్న దానం చేశారు.



శ్రీదేవి భూదేవి సహిత లక్ష్మినారాయణస్వామి.



గోవింద నామ స్మరణల మధ్య స్వాముల వారి ప్రాకారోత్సవం